REGD. NO. M. 3152 వెల 3 అణాలు ESTD. 1930

# జమీన్ రైతు

సంపుటి — 23
సంచిక — 48
★
30—11—51
శుక్రవారం

గౌరవ ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు. ★ నెల్లూరు ★ సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

# కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలకాళ్లు చల్లబడుతున్నాయి

## నెహ్రూ ఆంధ్రదేశపర్యటనతో కాంగ్రెస్‌కు అఖండవిజయం లభించి తీరుతుంది

★ ★ ★ మా రాజకీయ విలేకరి ★ ★ ★

ఆంధ్రదేశంలో కాంగ్రెస్ అన్ని సీట్లకు పోటీ చేస్తున్నది. ఒక్క కాంగ్రెసు మాత్రమే; కిసాన్ మజ్దూర్, కృషీకార్ లోక్, కమ్యూనిస్టు, సోషలిస్టు పార్టీలు అభ్యర్థుల సంఖ్య ప్రకారం ఒక దాని తర్వాత ఒకటిగా వస్తాయి. మరియు యీ వ్యతిరేక పక్షాల మధ్య అన్యోన్యంగా ఏ విధమయిన కలయిక లేకపోవడంచేత కాంగ్రెసుకు యింకా అనుకూల వాతావరణం ఏర్పడింది. ప్రత్యర్థుల అనైక్యతే కాంగ్రెసును మరింత బలిష్ఠం చేసింది. అయితే ఏ పార్టీలకు చెందకుండా, పాత వాసనలు పోగొట్టుకోలేని జస్టిసు పెద్దలతో సహా కొందరు స్వతంత్రులమని చెప్పుకొని త్రిశంకు స్వర్గంలో ఊగులాడుతున్నారు. మొత్తం వామి దేవస్థలలో మూడో వంతు వున్నారు. యీ మహానుభావులవి. అన్ని పార్టీల మధ్య తమకేమైనా భాన్స వుండదా అనే ఆశతో బయలు దేరిన జమీందారులు, జమీందారీ ఫాయాలోనివారుగూడ వీరిలో వే జరు.

ఇప్పటికు పడిన దాదాపు 800 నామినేషన్లలో రెండువందల వరకైనా ఉపసంహారణ జరిగే సూచనలున్నాయి. స్వాతంత్రీనిలోనో, శత

—తరువాయి 5 వ పేజీలో

ఓటరుకు చిక్కు ప్రశ్న!




నవనాగరిక స్త్రీలు ధరించే దుస్తులవలె ఎన్నికల ప్రణాళికలన్నీ ఒకేవిధంగా వున్నాయని అంటాడు ఆచార్య కృపలాని, వేటినిని మోసపోక, తగినపార్టీనివరించడం ఓటరుబాధ్యతైవున్నది.

# ఈ ఎన్నికలలో కాంగ్రెస్ విజయమే వాంఛనీయం

★ ★ పండిట్ నెహ్రూ ★ ★

దేశంలో శాంతి భద్రతలను పరిరక్షించి, అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరపగల సమర్థమైన రాజకీయపక్షం కాంగ్రెస్ ఒక్కటేనని.

ఇతర పక్షాలకు కాంగ్రెసును ఓడించాలనే తపనతప్ప, అవి చేయగల మేలు శూన్యమనీ, స్వరాజ్యాన్ని సాధించిన కాంగ్రెసే సుభిక్షాన్నికూడా సాధించగలదని స్పష్టంచేసి, భారతప్రజ కాంగ్రెస్ అభ్యర్థులనే ఎన్నికలలో సమర్థించాలని ఆయనపర్యటనలో ఉద్బోధించారు.

"ఈ వాలంటైరుకోటీలలోని నేను కేవలం వలంటీరులమంచి పనివాడినైనా కలుసుకున్నానని చెప్పవచ్చు.

"నాటికి ఒక వ్యక్తికైనా కలుసుకున్నాన్న మాట.

"నా సోదర ప్రజలను విశేష సంఖ్యలలో నేను తిరిగి కలుసుకుంటున్నాను. దానిని చూడగా ఇంతకాలంనుంచి నేను ఏకో క్తి నిద్రలో పడిపోయి ఇప్పుడిప్పుడే మేల్కొంటున్నానా అని నాకు అనిపిస్తున్నది.

—తరువాయి 5 పేజీలో

# కృష్ణాపార్లమెంటుకు భారతీదేవి

విజయవాడ పార్లమెంటుసీటు యెన్నికలకు రంగం సిద్ధమైంది. కాంగ్రెసు శ్రీ రాజ్యంపు లోకపార్టీ భారతీదేవిగారి పోటీకి తోడు కమ్యూనిస్టుపరంగా హరీంద్రనాథ ఛటోపాధ్యాయ పోటీయే భాయమైతే, కమ్యూనిస్టు విద్యార్థులను గాని బలపరుస్తారట!

కిసాన్ మజ్దూర్ పార్టీ తులసీరావుగారికి పదవులై స్వామివారి మద్దతు దొరకటంతో పెద్ద అండకొరతపడి అర్జునవిషాదయోగం అభినయిస్తున్నాడు. ఇట్లావుంటే పలపతిరావుగారు ఆయన్ను తగ్గించి, భారతీదేవిగారికే బలపరచటం వివేకవంతమని అశ్వత్థామ సలహాయిచ్చాడట. పరిశీలంగారి ఉపసభలో! విద్యార్థుల పూర్తి యువతరాన్నిగాని యేదీ విశదంగా తెలదు.

* * *

గుడివాడ నియోజకవర్గం కాంగ్రెస్‌లో యువతరానికి వాటాకోసమయినట్లుంది. అపెండిసైటిసు అన్నట్టుకిచ్చినా యెవ్వరుపోయినా, యెవ్వరుని యింతవరకు యెక్కడా ప్రచారంలేదట.

పార్లమెంటు ఓటరైనా సాధ్యమండి అని రాష్ట్ర వాణిజ్యంకు ప్రచారం సాగిపోతున్నదట! కృషీకార్ హనుమంతరావు యువకుడు ఉత్సాహముగా తిరిగి అనుకూల వాతావరణం సృష్టించుకుంటున్నాడు. కమ్యూనిస్టు కడియాల గర్జెట్టి కాట్రగడ్డతో గాడి గలిపాడు!

* * *

బందరు పార్లమెంటుకిట్లు పల్లపల్లి పార్టీని కూడా కాంగ్రెస్ రమణయ్యగారేయుడు భాయం చేసుకున్నారట. ఇంతవరకు రాజాగారి సహోద్యోగులందరుకున్న కృషీకార్ గ్రూపుకి యెక భాన్సులేదక్కడ! అయినా యింకా కృషిసాగుతూనే వున్నది. కాంగ్రెస్, కృషీకార్ లివురు జమీందారుమట్టా తిరిగే స్థితివచ్చిందిక్కడ రాజకీయాలు.

* * *

ఒక్క వ్యవహారం! బందె తిరుపతయ్యకు అనుకూలంగా లేదు. ముందు బలపరుస్తామన్నవారంతా కృషీకార్‌లో కలిశారట.

ప్రభాత ప్రెస్ - నెల్లూరు

కళాసృష్టికి నిలయము

ముంగమూరువారివీధి ❊ పోస్టుబాక్సు నెం 25.

లితో ప్రింటింగ్ శాఖ

— క్రొత్తగా నెలకొల్పబడినది —

నెల్లూరుజిల్లాకంతా ఇదే ప్రథమ కానుక!

మీరు కోరిన డిజైనులలో అన్నిరకముల

పోస్టర్లు వేసి యివ్వబడును.

ఎలెక్షను పోస్టర్లు ప్రత్యేకత!

అన్నివిధముల పుస్తకముల ప్రింటింగు, కలర్‌వర్కు, పెండ్లిపత్రికలు, లెటర్ హెడ్లు, రబ్బరుస్టాంపులు—బైండింగు చేయుటలో మా ప్రత్యేకతనుచూడండి!

## ఎన్నికలు: రాజకీయ పార్టీలు: మన కర్తవ్యం

# మాటలు కోటలు దాటినా కాలు కడప దాటని

# కమ్యూనిస్టులు త్రవ్వి తల కెక్కించేదేముంది?

**రాజకీయ పరిశీలకుడు**

ఎన్నికలు సమీపిస్తున్నాయి. పోలింగ్ ఒక్కొక్క చోట దగ్గర పడుతున్నకొద్దీ, ఎలక్షన్ వేడి ఒక్కొక్కడిగ్రీ పెరుగుతుంది. ఈవిధంగా ఎలక్షన్ జ్వరం పైపైకి పొంగి, పోలింగ్‌తో పాలుపొంగులాగ ఒక్కసారి చల్లారిపోతుంది. ఇది ప్రజాస్వామిక సాంప్రదాయం. ప్రజాస్వామికంలో విశ్వాసం వున్నవారి విషయంలో యెలక్షన్ వేడి పాలపొంగు అవుతుందే కాని ప్రజాస్వామికంలో విశ్వాసం లేనివారి విషయంలో మాత్రం యిది అన్వయించదు.

### అసామాన్య సంఘటన

నేడు ఆసేతుశీతనగపర్యంతం భారతదేశంలో జరగుతున్న ఎన్నికలు ప్రపంచ చరిత్రలోనే అసామాన్యమైనవి. 18 కోట్లమంది ఓటర్లు తమదేశ భవిష్యత్తును నిర్ణయించుకోనే యెన్నికలలో పాల్గొనటం ప్రపంచచరిత్రలో యిదే ప్రథమం.

అమెరికాలో యెన్నికలు జరగటం చూచాం: బ్రిటన్ యెన్నికలసంగతి విన్నాం. రష్యాలో యెలక్షన్ల మాటేమిటో తెలుసుకున్నాం. కాని యే దేశంలోనూ ఇంత ఎక్కువమంది ఓటర్లేగాక, ఎన్నికలలో పాల్గొనే రాజకీయపక్షాలు గూడా మన దేశంలో వున్నన్ని లేవు. అమెరికాలో రిపబ్లిక్, డెమోక్రటిక్ అనే రెండు ముఖ్యమైన రాజకీయపార్టీలున్నాయి. కమ్యూనిస్టు, లేబర్ పార్టీవగైరా యితర చిల్లరపార్టీలు స్థానికంగా అక్కడక్కడా చెదురుగావున్నా దేశం మొత్తంమీద నూటికి ఒక్కశాతం బలం గూడ కలిగిలేవు. అంటే సముద్రములో కాకి రెట్టవలె వుండే ఆ పార్టీలు గణనలోనికి రావటంలేదు. ఇటు బ్రిటన్‌లోనూ యింతే. లేబర్, కన్సర్వేటివ్ పార్టీలు అనే ప్రధానపార్టీ లున్నాయి మధ్యగా లిబరల్ పార్టీ ఒకటి, లేబర్ పార్టీపాలిటి సైంధవుడుగా కమ్యూనిస్టు పార్టీ—బలం లేకపోయినా వున్నామని కలెత్తుతాయి. ఇక రష్యాలోనో స్టాలిన్ కమ్యూనిస్టుపార్టీతప్ప, వేరొక రాజకీయపార్టీ పుట్టటానికి, పెరగటానికే అవకాశంలేదు; పార్టీ లేదు. అలాంటి దేశాలలో జరిగేయెన్నికలలో అభ్యర్థులను యెన్నుకోటం ఓటరుకు అతి సులువైనపని.

### కని ఎని యెరుగని అభ్యర్థులసంఖ్య

కాని మనదేశంలో అభ్యర్థి వరణం అంత తేలికైనపనిగాదు. 14 రాజకీయపార్టీలు దేశస్థాయిలో (National Sale) యెలక్షన్‌లో పాల్గొంటున్నాయి. ఇవిగాక యేరాష్ట్రాని కారాష్ట్రంలో రాష్ట్ర జిల్లాస్థాయిలో కనీసం రెండు మూడు డజన్ల పార్టీలయినా పాల్గొంటున్నాయి ఈ లహరి రాజకీయపార్టీల అభ్యర్థులేగాక, యెక్కడికక్కడ అన్ని రాజకీయ పార్టీల కరపత్రాకలనీ మొత్తం యెందరు అభ్యర్థులు ఎన్నికలలో పాల్గొంటున్నారో, అంతకు మించిపోతుండా స్వతంత్రులుగా నూ అభ్యర్థులుగా నిలుస్తున్నారు

ఒక్క మద్రాసురాష్ట్రం విషయమే చూస్తే యీ సంగతి సుబోధకమవుతుంది. ఈ రాష్ట్రంలోని అసెంబ్లీస్థానాలు 375 కు 17 రాజకీయ పార్టీలు 1350 గురు అభ్యర్థులను నిర్ణయిస్తే, స్వతంత్రులుగా దాదాపు 1150 మంది నిలబడ్డారు. ఇంతమంది అభ్యర్థులలోనుంచి తమప్రతినిధిని యెన్నుకోవటం ప్రజాసామాన్యానికి, అందులో ముఖ్యంగా రాజకీయార్థిక విషయపరిజ్ఞానంలేకపోవటమేగాక, సామాన్య విద్యాగంధంగూడాలేని ఓటర్లకు అత్యంతకష్టమైనపని.

అయా పార్టీల ఎలక్షన్ వాగ్దానాల నిజ తత్వాన్ని పరిశీలించి, ప్రజలనిరాశకు, తోడ్పడటం ప్రజాక్షేమాభిలాషుల ప్రథమ కర్తవ్యం.

మనదేశం రాజ్యమేగాని, మతం ప్రాతిపదికపై యేర్పడిన రాజ్యంగాదు. అన్ని మతాలకు, కులాలకు, వర్గాలకు సమానావకాశాలొసంగే సెక్యులర్ స్టేట్‌లో మతము, కులము ప్రాతిపదికగాగల పార్టీలను రాజకీయపార్టీలుగాకూడ పరిగణించుకొనుటకు వీలులేదు. ఈ దృష్టితో మాస్లిం, ముస్లింలీగు, హిందూమహాసభ, రామరాజ్య పరిషత్తు, భారతీయ జనసంఘము లాంటి రాజకీయరంగులగల మతపక్షాల విషయం విశేషంగా ఆలోచించకుండానే అవతలపెట్టి, మిగిలిన యితరపార్టీలమధ్య యేపార్టీని యెన్నుకోవాల అనే సమస్యకువస్తాం

### రాజకీయ పార్టీలలో వడబన

మనరాష్ట్రానికి సంబంధించినంతవరకు యిక మిగిలియున్న యితరరాజకీయపక్షాలలో చెప్పకోదగినవి (1) కాంగ్రెస్ (2) కృషికార్ లోక్‌పార్టీ (3) ప్రకాశంగారి ప్రజాపార్టీ (4) సోషలిస్టుపార్టీ (5) కమ్యూనిస్టుపార్టీ.

ఈ పార్టీలమధ్య యేపార్టీని యెన్నుకోవాలి అనే సమస్యను చర్చించుకొని నిర్ణయించుకోనేముందు, ఆయా రాజకీయపార్టీల పూర్వాపరచరిత్ర తెలుసుకోవేగాక, గత పదేండ్లుగా దేశానికి నాయకత్వంవహించి నడిపిన రాజకీయ పార్టీ ఎలక్షన్ ప్రణాళికతో ఆయా రాజకీయ పక్షాల ప్రణాళికలు వాగ్దానాలను పోల్చుకొని చూడటం అత్యవసరం. అలా పోల్చుకొని, రానున్న పదేండ్లలో మనకుగల అవకాశాలు సాధ్యాసాధ్యాలు గమనించుకుంటూ, వాటి దృష్ట్యా యెవరిచేతికి యింటిపెత్తనము, తాళం చెవి యివ్వటం అనే విషయం నిర్ణయించుకోవాల. అంతేగాని యేమేమో త్రవ్వి తలకెత్తిస్తామని చెప్పే మాయమాటలకుమాత్రం లోనుగారాదు. ఇలావాస్తవిక జగత్‌లో వాస్తవికదృష్టితో పరిశీలించి విజ్ఞమైన నిర్ణయంచేసుకోవలసియుంది.

ఈ విధంగా విమర్శ పరిశీలనకు గడంగునపుడు ఒక్కొక్కపార్టీ యెలక్షన్ ప్రణాళిక, వాగ్దానాలను, విడివిడిగా కాంగ్రెస్ ప్రణాళిక, వాగ్దానాలు, చర్యలతో పోల్చి పరిశీలించటం మంచిది. ఈ సరిపోల్చుకోవటం చివరనుంచి ప్రారంభించుకుందాం, సౌకర్యం కోసం. అంటే యీ వారమునకు కమ్యూనిస్టుపార్టీ ప్రణాళికను తీసుకుందాం.

### వాస్తవికతకు దూరం

ఒక్క వాస్తవికత అగత్యంలోతప్ప, యితర అన్ని లోకాలలోనూ విహరిస్తుంటారు కమ్యూనిస్టులు. అందువల్లనే వారు చెప్పేమాటలన్నీ వింతగా వుంటాయి.

—కొరత 11 వ పేజీలో

# అరచేతి వైకుంఠానికి మురిసితే ముప్పు తప్పదు

### నిజాయితీగలవారు కావాల

ఓట్లభిక్షకై బయలుదేరే నానా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అరచేతిలో వైకుంఠం చూపుతూ, ఓటర్ల కండ్లు మిరుమిట్లు గొల్పుతూ యీ పెలకోజులా తిరుగుతారు. అలా తిరుగు వారిలోనుంచి మాట నిజాయితీగల వారిని ఓటర్ యెన్నుకోవలసివుంది.


స్వతంత్రులు—సర్వ స్వతంత్రులు. వారికి వారే స్వతంత్రులు. ఒక కార్యక్రమం, శిక్షణ, ప్రణాళికలేనివారు. 'ఎప్పటికెయ్యది ప్రస్తుత మప్పటికా మాటలాడి' సంచరించేవారేగాని వారు అందరికి ఒక విధమైన ప్రణాళిక, కార్యక్రమం, దృక్పథం లేకపోవటంవల్ల ఎలక్షన్ వాగ్దానాలు, చెల్లించుకోలేని అసమర్థులు. కావున వారికి ఓటు యివ్వటమంటే, అసమర్థతను, అల్లకల్లోలమును కొనితెచ్చుకోవటమే అవుతుంది.

### మతపక్షసక్తికూడదు

ఇకపోతే విభిన్న రాజకీయ పక్షాలమధ్య యే పార్టీని యెన్నుకోవటం అనే సమస్య మిగులుతుంది.

వివిధ రాజకీయ పక్షాల మధ్య, సరియైన పార్టీని, తగినంత బలంతో ఎన్నుకొనకపోయినా రానున్న ఐదు సంవత్సరాలేగాదు; తరతరాలుగాగూడ కొరవితో తలగోక్కున్నట్లవుతుంది. కావున వివిధ పార్టీల నిజస్వరూపాన్ని,



# కామినియా నూనె (రిజిస్టర్డు)



శిరోజములకు - మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె

వెంట్రుకలు రాలిపోవుటను నివారించును — తలను — మెదడును చల్లబరచి — వెంట్రుకల పెరుగుదలను గట్టిపరచును — శిరోజములకు అందమును — కాంతిని కలిగించి సుగంధ పరిమళమును మనసునకు సౌఖ్యమును కలుగజేసి తృప్తిపరచును.

# ఓటో దిల్ బహార్ [రిజిస్టర్డు]



ఆకర్షణీయమును ప్రజాను రంజకము ఈవాసనద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసుల ఆనందము నొందుడు.

సువాసన గొప్పగుటయందు అప్రమానప్రఖ్యాతిని చిర కాలమునుండి గడించియున్న యీవాసనద్రవ్యమును కొన్ని కోట్లు మీ చేరువలో చల్లుకొనినచో చుట్టు ప్రక్కలనెల్ల గుమగుమ మనోహరవాసన వెదజల్లును.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

AGTS:—Anglo-Indian Drug & Chemical Co., BOMBAY.

# ఈ ఎలెక్షన్ మేఘాలనుండి కాంగ్రెస్ చంద్రుడు బయటకొస్తాడు! ★

ప్రజాస్వామ్యాన్ని పటిష్ఠపరచే శక్తులు రెండు:- ఒకటి వ్యక్తి, రెండు వర్గము.

వ్యక్తి వర్గశ్రేయస్సుకోసము, వర్గం వ్యక్తి శ్రేయస్సుకోసం కృషిచేస్తూ పురోగమించినట్లయితే, ప్రజాస్వామ్యం పటిష్ఠవంతమవుతుంది.

అందువల్లనే ప్రజాస్వామ్యంలో వ్యక్తి బిందువైనట్లయితే, వర్గం పరిధిగా రూపొందుతూ వుంటుంది. వ్యక్తిని ఆధారంగా చేసుకుని, పరస్పర సహకారమూర్తితో వ్యక్తిని పరిపోషిస్తూ వచ్చినట్లయితే, వర్గం సంపూర్ణమైన వర్తుల రూపము పొందుతుంది. ఆవర్గమే సంఘంగానూ, సంఘమే గ్రామంగానూ, రాష్ట్రమే దేశంగానూ సోపానక్రమంలో జాతిక్షేమాశయం విశాలమూ, సువిశాలమూ అవుతుంది. ప్రజాస్వామ్య ధర్మములో వ్యక్తి, వర్గము ముఖ్యముగా గమనించవలసిన సూక్ష్మధర్మం ఇదే...!!

అయితే, వ్యక్తికి - వర్గానికి మధ్య అసహకారత ఒకేసారి పొడసూపినట్లయితే, సంఘంలో స్పర్థ, సంఘర్షణ అనివార్యం కాకతప్పదు. వర్గంకంటె వ్యక్తివిలువ హెచ్చినట్లయితే, జాతి పురోభివృద్ధి కుంటుపడకమానదు; అట్లే వ్యక్తి కంటె వర్గానిక్యత మించినట్లయితే వ్యక్త్యభివృద్ధి కుప్పకూలకతప్పదు. కాగా వ్యక్తి, వర్గాలమధ్య పరస్పరాధార సహకారభావాలు సమపాళ్లన



ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రణాళిక?

నెలకొనవలసి వున్నది ప్రజాస్వామ్య వ్యవస్థలో పోషింపబడవలసిన మూలసిద్ధాంతమిది!!

ఈ సిద్ధాంతాన్ని ఎంత పోషించదలచినప్పటికిని, వ్యక్తికి వ్యక్తికిమధ్య, వర్గానికి వర్గానికి మధ్య సంఘర్షణ ఏదో ఒకరూపంలో ఏదో ఒక సమయంలో ఎప్పుడూ పొడసూపుతూనే వుంటుంది. అయినప్పటికీ ప్రజాస్వామ్య ధర్మములో నిష్ణాతులైన మహనీయులు ఈ సంఘర్షణను, చెడుకుగాక, మంచికే ఆలంబనంగా మార్చుకొంటూవస్తుంటారు. అట్టి మహనీయుల హస్తదాలనంలో నడకసాగించిన జాతి అభివృద్ధేగాని పతనంలేదు.

ప్రజాస్వామ్యంలో అనివార్యమైవుంటున్న ఈ సంఘర్షణను అభివృద్ధిని సాధించు ఉపాయ

మంగా మార్చే నేర్పుతో "భిన్నత్వంలో యేకత్వాన్ని సాధించడం"గా పెద్దలు నిర్వచిస్తూ వుంటారు.

భారతదేశంలో "కాంగ్రెసుయుగం" ఇట్టి మహాధర్మాన్ని సాధించిన స్వర్ణయుగం అయింది. కాంగ్రెసు రథసారధి మహాత్మాగాంధీ యుగపురుషుడైనాడు. వివిధ జాతులను భిన్న ఆశయాలను, విరుద్ధభావములను—అందరిని కలిపి అటువంటి భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించి, దేశాన్ని ఎంతో పురోగమింపజేశాడు. ఇన్ని విభిన్న వర్గాలను కాంగ్రెసు కేంద్రీకరించి ఆ మహనీయుడు మహత్తరకృషి చేయటంవల్లనే కాంగ్రెసు యావద్భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి, భారతదేశమే కాంగ్రెసు, కాంగ్రెస్సే భారతదేశముగా చెప్పబడినది.

ప్రజాస్వామ్య ధర్మములో ప్రాధమిక శక్తిని భూరించగలిగినందువలననే బాపూజీ

శీలము, సమర్థతేగాక ఏకాగ్రతకూడ అవసరం

—

ఓర్పులు, సమర్థులైనవారికి కాంగ్రెస్ ఏల పోటీపెట్టుకున్నది? అని ప్రశ్నిస్తారు. కాని అలా ప్రశ్నించేవారికి ప్రజాతంత్ర రాజకీయాలు అవగాహనకాలేదనిమాత్రం తేటతెల్లమవుతుంది. పార్టీ మెంబరు, శాసనసభలకు ఓర్పులు, సమర్థులైనవారు కావాలంటే నా అభిప్రాయంలో కాంగ్రెస్ పార్టీ పాలసీ, కార్యక్రమాలతో ఏకీభవించే ఓర్పులు, సమర్థులు కావాలనేగాని, ఏటికోరు, కోటికోరు యిచ్చేటువంటి వారెంతటి సమర్థులు, శీలవంతులైనా ప్రజాస్వామికం పక్రమంగా పనిచేయజాలరు. కావునే కాంగ్రెసు కార్యక్రమము, ప్రణాళికలతో ఏకీభవించగలిగిన శీలవంతులు, సమర్థులకుకూడ కాంగ్రెస్ పోటీపెట్టింది.

—నెహ్రూ

కొందరు కొంగుపట్టుకుని నడిపారు. ఇంకొందరు సిద్ధాంతాలతో చెప్పుకుంటూరు; మరికొందరు పరిశీలించదల్చుకొనటివి పెట్టి అందరికీ నీడనిస్తారు.

అట్లే కాంగ్రెసు అనే వటవృక్షం క్రిందకు అన్నివర్గాలవాళ్లూ చేరారు. కొందరు పొయ్యి పెట్టి పొగకొడుతున్నారు. మరికొందరు గొడ్డు పెట్టి నరికేస్తున్నారు. ఇంకొందరు వుపకారాలు చేస్తున్నారు. మరికొందరు అర్తులకు ప్రజలకు సేవచేస్తున్నారు.

పరిశీలించదలచి పెట్టేందుకల్ల వటవృక్షానికి పేరు పోకపట్లు, సేవచేసేవారివరంగా సంస్థకు కీర్తి ప్రతిష్ఠలు వస్తాయి. పొగపెట్టేవారిపొగకు ఎంతో కాలంవుండదు; అది అంతలోనే గాలిమాత్రాన వివ్వమై పోతుంది. ఏ సద్భావంతో ఆ నిమ్మపొగనై యున్నా పరిశీలించదల్చి దానిని సహయింప కేకరుమానరు.

స్వాతంత్ర్య సమరం సాగిస్తు తీవ్రమైన సంధ్యలో వున్న సమయంలోనే కాంగ్రెసుకేంద్రీకరించి కొందరు దుష్టులు చేరివుండటం మనం ఎరుగుదుము. ఇక, స్వాతంత్ర్యం వచ్చినంతకాలం కొందరుండి కవర్తనులు కాంగ్రెసుక్రిందకు చేరినారని చెప్పుకోవటంలో వింతలేదు—

కాగా, నేడు "కాంగ్రెసుకుళ్లిపోయింది" అని కేకలుపెట్టేవారి విమర్శలలోని ఉద్దేశ్యము మనం అర్థంచేసుకోవచ్చు – అట్టివారికి సమాధానంగా "ప్రణాళికలే ప్రముఖము వున్నారని, వారు ఆయాసమయాల్లో అవసరా

—కొరవ 10 వ పేజీలో

# ప్రజాస్వామ్యంలో వ్యక్తి బిందువైతే సంస్థ పరిధివంటిది!

అధ్యక్షతములో కాంగ్రెసు, Unity in Diversity ని సాధించినదని. ఆ సంస్థ ఆశయమని. మెజారిటీ వంటి ప్రజాస్వామ్య సూత్రాలను ప్రస్తుతించారు.

ఈ ధర్మాన్నే గాంధీ, అనుసరించిన వారందరికి జవాబిస్తూ, పండిత జవహర్‌లాల్ నెహ్రూ "We divide to unite" అన్నాడు. అంటే, ఈమాటలకు యధార్థార్థంలో మేము కాంగ్రెసు "ఐక్యం కావడానికే మేము విడిపడతాము" అని స్ఫురించడం సహజం. కాని, ఈ మాటలకు ఇంతకంటె గొప్పదైన అర్థం వుంది—ఏమంటే! మేము విడిపడతాము—అన్న దానిలో వ్యక్తి స్వాతంత్ర్యతా మహాతాత్పర్యం ఇమిడివుంది వ్యక్తికి ప్రాధాన్యతనిస్తూ, అనగా వ్యక్తి అభిప్రాయానికి గౌరవాన్ని ఇస్తూ, కర్మాలంగా వచ్చే అభిప్రాయభేదాలను సంఘర్షణను సహించుకొంటూ మేము ఐక్యం అవుతాము—అని. అంటే, వ్యక్తి వర్గానికి లొంగ్బకాడు; వర్గం వ్యక్తిని చిమ్మ్బకాదు అని దీనిభావం. ఇట్టి మహనీయమైన భావంతో గాంధీ, నెహ్రూవంటి మహానాయకులు కాంగ్రెసుకు ఒక మహోత్తరమైన రూపాన్ని చెక్కుచెదరనీయక దిద్దుతూ వ్యక్తి విలువను, వర్గ చైతన్యాన్ని పెంపొందింపచేస్తూ వచ్చారు. అందువల్లనే కాంగ్రెసు ఆశయాలు అంత మహోన్నతమైనవిగా ఏర్పడినవి. ఆ ఆశయాల క్రింద పరిరక్షితులు కాని వర్గంకాని, కులంకాని, జాతిగాని, దేశంగాని వుండటానికి వీలులేదు.


కాంగ్రెసు ఒక పెద్ద వటవృక్షం. ఆ వృక్షశాఖలమీద అన్నిరకాల పక్షిజాతులు నివసించవచ్చు; దానిఛాయలలో అన్నిరకాల ప్రజలు విశ్రమించవచ్చు.

అయితే, చెట్టుక్రింద విశ్రమించవచ్చే పాంథులలో అనేకరకాలవారు వుండటం సహజం. కొందరు పొయ్యిపెట్టి పొగపెడతారు. మరి

కాంగ్రెసుకు ఎందుకు ఓటుచేయాలి? (2)

B-146 EKCO RADIO

డ్రైబ్యాటరీసెట్ 5 వాల్వులు



డ్రై బ్యాటరీతో సహా రూ 400/- లు

సాయినాథన్ & కో., ట్రంకురోడ్డు — నెల్లూరు.

-: గమనింపుడు :-

సరసమైన ధరలకో సకాలమునకు రేడియోలు రిపేరుచేసి యివ్వబడును.

మహాత్రిఫలాది తైలము

రక్తపోటు, నిద్రాభంగము - శిరోభ్రమ. మనోదౌర్బల్యములను

★

కల్పాశ్రమము

నెల్లూరు.



వినదగిన విషయాలు ★★★

# శిష్యులులేని స్వాములవారు ఆంధ్రఫ్రంట్ కాశాజీ!

——:o:——

ఎన్నికల పారమ్యంకోసం ఎగబడుతూన్న పార్టీలను చూస్తూవుంటే, ఆంధ్రదేశంలో ఇటీవల తైలంచేసిన 'పెట్టు' పారమ్యకర్లోలాలు జ్ఞాపకం రాకపోయాయి. పార్టీలు పార్టీస్వామిక పాలనను కల్పించడానికి చూపుతున్న ఈ ఆరు రటీ సూక్ష్మనీయమవుతున్నది; ఇది ఆరోగ్య చిహ్నం కాదని–ఒక పత్రిక పెద్దమనిషి స్వగతంలో అనుకుంటున్నాడే, మరుక్షణంలో ఇట్టే విస్మయంలో కూలబడ్డాడు; ఎందుచేత? అంటే, వివిధపార్టీల ఎన్నికల ప్రణాళికల పుస్తకాల నన్నిటినీ ఓ పెట్టె చేర్చి, చిత్తుకాగితాలుగా చిల్లర దుకాణంలో అమ్మిచేస్తున్న ఓకుర్రి వాణ్ణిచూచి...!

• • •

పాలిటపట్టణంలోనూ పెరిగిపోతున్న జనాభాలో చాలామంది నిరుద్యోగంతో బాధపడుతున్నారని, అట్టివారి జీవనోపాధికోసం ఎన్నికల పుణ్యమా అనివచ్చిన అవకాశాన్ని పురస్కరించుకొని ఒక జీవనోపాధి కార్యక్రమాన్ని చూపించాలనే ఆలోచనలో ఇటీవల విజయవాడలో ఒక ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీని స్థాపించాలనుకుంటున్నారు: ఆ కంపెనీ ఆశయాలు ఏమంటే: సైకిల్ ప్రచారకులు, కాలి ప్రచారకులు, అరుపు ప్రచారకులు అనే మూడురకాల ప్రచారకులను ఈ కంపెనీ సప్లయిచేస్తుంది. మూడురకాలవారికి రోజుకూలి, భత్యం మూడు రేట్లలోనూ చెల్లించాలి. ఆయా ప్రచారం చేయించుకునేవారు జెండాలను సప్లయిచేసి, కూలీముందుగానే నిర్ణయించుకుంటూ బకాయా చెల్లించాలి. ఈ ప్రచారకులకు డబ్బుప్రధానం కాని పార్టీ పాలసీలతోను నినాదాలతోను నిమిత్తంలేదు. అప్పుడే స్థాపించబోయే ఈకంపెనీచేసిన కొద్దిపాటి మచ్చు ప్రయత్నంలోనే మంచిలాభాలను సంపాదించిందట!

• • •

అమెరికా కాటన్‌మార్కెట్ ప్రముఖులొక్కరే నిజాయితీపరులని ఇదివరలో ప్రసిద్ధముండేది. కాని, ఇప్పుడు ఇండిపెండెంటు క్యాండిడేట్లు ఆ కీర్తిని కాజేస్తున్నట్లున్నారు. ఏమంటే ఒక్కొక్క పేటలో ఒక్కొక్క ఎన్నికల కార్యాలయాన్ని స్థాపించి, అర్ధరాత్రిదాకా పనిచేయడం ప్రచారంకోసమూ, ఓట్లకోసమూ కాదు; పోటీనుండి విరమించుకోవడానికి ఎదుటి పార్టీనుండి ఎంత ముట్టుతుంది? అనే అంకెలను నిర్ణయించే రాయబారాలను నడపటంకోసమేనట!

• • •

ఎన్నికలలో పోటీచేయటానికి ఆయా పార్టీలు నిలబెట్టిన అభ్యర్థులకంటె స్వతంత్ర అభ్యర్థుల సంఖ్యయే ఎక్కువగా వుండటం చూస్తే మనప్రజలకు ప్రజాస్వామ్యవిధానంలో వున్న అచంచల విశ్వాసం విదితంకాకమానదు! శాసనసభ్యుడు కావటానికి, మంత్రి కావటానికి అర్హులు మన దేశంలో చాలామందివున్నారనే అంకెలంకూడా అర్థమవుతుంది. అయితే, మంది ఎక్కువైతే మజ్జిగ పలచనయిందనే సామెత ప్రకారం పరిపాలించే అర్హులు ఎక్కువ కావటంవల్ల పరిపాలించలేనివాళ్లకు పాట్లు ఎక్కువైపోతూ వున్నాయని అనుకోవచ్చు.

## ఇండియా అపరస్థానిస్సుకారాదు

### పండిట్ నెహ్రూ హెచ్చరిక

దేశంలో తలెత్తిన అనేక రాజకీయపార్టీలు మనకేమీ మేలుచేయజాలవు. ఈ ఎన్నికల ఫలితంగా స్థిరమైన ప్రభుత్వం యేర్పాటు కలశక్తితో యేకోటక రాజకీయపక్షాయనా ఎన్నికలలో గెలుపొందకపోతే, జాతి బలహీనపడి స్థిరత్వమునే కోల్పోతుంది. పర్యవసానంగా బుర్రలో యెన్ని మంచి కార్యక్రమాలువున్నా, ఒక్కటీ అమలు జరుపలేక దేశంతీరాశ్రయపోతుంది. కావునే బలమైన రాజకీయపక్షంగా యీయెన్నికలలో కాంగ్రెసు గెలుపొంది తీరాలని నా ఆశ.

• • •

ఆంధ్రాఫ్రంట్ తరఫున నిలబడేవారికి అభ్యర్థులు దొరకటంలేదట! మరి ఆ కాశేశ్వరరావుగారు శిష్యులులేని స్వాములవారు కావాలసిందేనా?

• • •

ఎన్నికల ప్రచారం పేరు చెప్పేటప్పటికి ఇటీవల కాశీకి అకస్మాత్తుగా పొంగురోగం వచ్చిందని చెప్పుకోవటంలో అతిశయం లేదుట. ఆయనకు పొంగురోగం రావటానికి అసలు కారణం; "ఎన్నికలయ్యేవరకు మాకు ఓటర్లతో పనికాని, ఎన్నికల్లో గెల్చిన తరువాత మాకు ప్రజలతో పనిలేదు" అని వెనక అన్నమాటలు చటుక్కున స్ఫురణకు వచ్చి, ఇప్పుడు ప్రజల ముఖం ఏ మొహంతో చూడటమా? అనే భయంగా లేదట.

• • •

కాశేశ్వరరావుగారి ఆంధ్రా ఫ్రంటుకు అభ్యర్థులు దొరక్కపోతే, ఆయన శిష్యుల్లో ఒకాయన "ఇదీ కాంగ్రెసు ప్రభుత్వం అనుభవించిన కంట్రోళ్ల విధానపు దుష్ఫలితమే. ఓపెన్ మార్కెట్‌లో సరుక్కు లేకపోతే అయితే ఇక బ్లాక్‌మార్కెట్‌లో సంపాదించాలి" అని ఆఖరి సంధ్యవేళ అభ్యర్థులకోసరం బ్లాకు వీధులకు వెళ్లడం మంచిదని సలహా యిస్తున్నారట.

## ఒరిస్సా ప్రధానికి విద్యార్థిపోటీ

శివ పట్నాయకు పానుగ్రాహి మాపకేదకే కోపంతో ఒరిస్సా ప్రధాని నవకృష్ణచౌదరితో ఒక విద్యార్థి పోటీచేస్తున్నాడు. విద్యార్థులు ఉద్యమం చేయడం ఈ దేశంలోతప్ప మరే దేశంలోనూ లేదంటాడు ఆచార్యకృపలానీ.

## నెల్లూరుజిల్లా ఓటర్లు

నెల్లూరుజిల్లాలోని ఆయా నియోజక వర్గాలలోని ఓటర్ల సంఖ్య దిగువనిస్తున్నాము:-

| నియోజకవర్గం | | ఓటర్లు |
|---|---|---|
| గూడూరు | | 66,108 |
| వెంకటగిరి | | 87,675 |
| రాపూరు | | 69,459 |
| నెల్లూరు | టవున్ | 34,284 |
| | తాలూకా | 90,204 |
| కోవూరు | | 74,1 8 |
| ఆత్మకూరు | | 60,412 |
| కావలి | | 76,506 |
| ఉదయగిరి | | 62,322 |
| కనిగిరి | | 82,577 |
| కందుకూరు | | 1,39,244 |
| దర్శి | | 73,902 |

ఊసుపోక ※※※

# "కృపలానీమాట ఎంతకటువో అంత యదార్థంవుంటుంది"

వెనక ఓ అమెరికన్ జర్నలిస్టు అన్నాడు; "కృపలానీ బుర్ర బరువైనదేగాని, మాటమాత్రము చాలా కటువుగావుంటుంది." అని. ఆ అమెరికన్ జర్నలిస్టు ఇంతవరకే ఆతణ్ణిగురించి అర్థం చేసుకున్నాడు, కాని అతనికి తెలియని విషయాన్ని గురించి నేనొకటి చెబుతున్నాను. "కృపలానీమాట ఎంతకటువో అంత యదార్థం కూడా అందులో వుంటుంది" అని.

నామాట నమ్మలేనివాళ్ళకు అతడు ఇటీవల అన్న ఒకమాటను నేను జ్ఞాపకంచేస్తున్నాను. "ఈ ఎన్నికల్లో ఓట్లుఅన్నీ వామపక్షాలవాటికి, సీట్లుఅన్నీ కాంగ్రెసుకువస్తాయి" అని.

ఈ మాటలో కటువుదనం యెంతవుందో, యదార్థంకూడా అంతవుందికదా!

అయితే నిజాన్ని నిజమనిచెప్పినా నమ్మలేని వాళ్ళు మనలో చాలామందివున్నారు - కనుక ఇట్టివాళ్లకు కూడా నమ్మకము కలిగించటానికి ఇంకొన్ని విషయాలను చెప్పదలచుకున్నాను.

కృపలానీచెప్పిన మాటలు నిజమవటానికి, అనగా "ఓట్లు వామపక్షాలవారికి, సీట్లు కాంగ్రెసుకు" అన్న మాటలు నిజమవటానికి సందేహము లేనిమాట నిజం.

ఈ నిజమైన మాటనుబట్టి కృపలానీ పక్షం ఈ ఎన్నికల్లో పోటీచేయడం 'ఓట్ల' కోసమే కాని, 'సీట్లు' కోసం కాదన్నది స్పష్టం.

ఇదీ నిజమని నమ్మలేనివాళ్లకు అతడు చెప్పిన మాటనే ఉదహరిస్తాను:-

"ప్రజాపార్టీ అధికారంలోకి వస్తే నేటి కాంగ్రెసు ప్రభుత్వంకంటే సుపరిపాలనను ప్రజలకిస్తుందనే గ్యారంటీలేదు; గ్యారంటీలేదు; గ్యారంటీలేదని ముమ్మాటికీ చెబుతున్నాను. అయితే, పాత దుమ్ముకంటె – కొత్తచీపురు మంచి దేమో చూడండి....అంతే" అంటూ నిజాయితీగా ఉపన్యసించాడు.

అంటే, ప్రజాపార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకష్టాలు తీరిపోతాయనే హామీ యేమీ లేదని చెప్పడంటే - కృపలానీ పైనిచెప్పిన మాటను మనం నిజమని నమ్మకతప్పదు.

ఏమంటే, అతను ప్రయత్నించేది ఓట్లకోసమేకాని, సీట్లకోసం కాదుకదా! సీట్లుగెలిస్తేకదా అధికారం లభించేది; అధికారంవస్తేనే కదా, పరిపాలనచేసేది....అలాలేదు–చాలా లేదు కొందరుచేసే పోలింగంతన్నట్లు – సీట్లకోసం పోటీచేయని కృపలానీ సుపరిపాలన ఇస్తాడనే గ్యారంటీ ఏమిటి?

అందుచేత కృపలానీ యేమాట అన్నా అందులో కటువుదనానికి తోడు యదార్థం కూడా వుంటుందని నమ్మమని కోరటం నాతప్పుకాదు.

ఇంతచెప్పినా ఇంకా నమ్మలేనివాళ్లుంటే, వారి ఎన్నికల మేనిఫెస్టో చూడమని కోరుతున్నాను. "మా పార్టీకి డబ్బులేదు; డబ్బు అక్కరలేదు" అని చెబుతూనే వున్నారుకదా. ఓట్లకోసం వస్తున్నారుకాని, పాపం వారు ఓట్లకోసమే – సీట్లకోసము యెన్నికల్లోకి వస్తున్నారా?

కనుక కృపలానీమాట యెంత కటువైనది అయినా – నిజమయినది అనికూడా ప్రజల్ని నమ్మమని, ఆయనతరఫున వేడుకొంటున్నాను.


రిజిస్టర్డు నెం. 102293



శ్రీ వ్యాజీ

సుగంధ

★ వక్కపొడి ★

వెంకటగిరి టవున్

# జనవాణి

30—11—1951 : : శుక్రవారము
శ్రీ ఖర, మార్గశిర శుద్ధ విదియ

## మన ఓటు ఎవరికి?

—౦—

ఒక రాజకీయార్థిక కార్యక్రమంగాని, ప్రణాళిక గాని లేని స్వతంత్రులకు ఓటు యివ్వట మంటే గందరగోళాన్ని కొనితెచ్చుకోవటమే అవుతుందని గతవారం అనుకున్నాం.

ఇకపోతే మన ఓటు యెవరికి?

మతం పేరుతో, కులం పేరుతో ఆ సేకమంది మనం పేరాలు ఓట్ల పాలిని చేజిక్కించుకొని భిన్నమైన వు చంతులు దీయుటారు. వారందరినీ ఒక ప్రక్కకు నెట్టి పెట్టి వుంచాలి.

ప్రభుత్వం నిర్మించే యితర ప్రాతిపదికలు రోజ్లు ఏ ఒక్క మతంవారికి గాని, కులంవారికి గాని గుత్త కాజాలవు. అదేవిధంగా ప్రభుత్వం తలపెట్టే అనేక ఆర్థికాభ్యుదయ ప్రణాళికలకు, జాతీయ ఆర్థికాభ్యున్నతికి మతము కులముల తారతమ్యం లేదు. కావున మతం పేరుతోను, కులం పేరుతోను ఓట్ల భిక్షను బయలుదేరుటలో స్వార్థంలేదని యెంచవలెను. ఇదియుకాక, నిన్న మొన్న కేసరీ మనది సర్వమతస్థుల లౌకికరాజ్యమని లోకానికి చాటింది. నేను పెన్నులాపి ఏకోఒక మత రాజ్యంగా మార్చుకోవలసినటిది ముప్పేమి రాలేదే! కావున మతం కులాల పేరుతో ఓట్లకు వచ్చే హిందూమహాసభ, జనసంఘం, ఆర్. యస్. యస్. ముస్లింలీగు లాంటి పక్షాల ప్రసక్తి లేకుండా యితర పార్టీల ఆర్థిక కార్యక్రమాల, ప్రణాళికలను తరచి, నేటి పరిస్థితుల లో యే పార్టీ కార్యక్రమం ప్రణాళిక ఆచరణీయమో గాక ఆచరణసాధ్యమో తేల్చుకొని, ఆ పార్టీ అభ్యర్థులకే బహుళ సంఖ్యా కులుగా యెన్నుకోవటం అవసరం.

కమ్యూనిస్టుపార్టీ యితరులకు దౌర్జన్య విధానాన్ని విడలేదు; నాగరిక సమాజానికి ప్రాతిపదికయైన అహింసావిధానంలో వారికి విశ్వాసములేదు. హింసా, అహింసలు వారికి చదరంగం ఆటలోని పావులవంటివేగాని విశ్వాసంతో గూడిన లక్ష్యాలుగావు. ఈ వస్తుతత్వాన్ని భారత కమ్యూనిస్టు నాయకులు డాంగే, ఘోషుల ప్రకటనే తెల్పుతోంది. మరియు, వారి యెన్నికల ప్రణాళికలో కాంగ్రెస్ కన్న చెప్పుకోదగ్గ ఆచరణయుక్తమగు లక్ష్యాలు కాన్పించుటలేదని ఈ సంచికలో రాజకీయ పరిశీలకుడు గావించిన సమీక్ష నిరూపణతో యేకీభవిస్తున్నాము.

కావున దౌర్జన్యపంథానుసరిని, నిర్మాణదృక్పథ మిమన్నార్తి మైనలేని కమ్యూనిస్టులనుగూడ బలపరచరాదని మా విజ్ఞప్తి.

ఐతే యిక మన ఓటు యెవరికి?

---


**శ్రీ వాణి ట్యూటోరియల్ స్కూలు**
(మంటపాలు) అచారపేట — నెల్లూరు.
ఆంధ్రమెట్రిక్, S. S. L. C. విద్యార్థులకు శ్రద్ధగా ట్యూషన్ చెప్పబడును. 8 సంll లుగా మంచి పద్ధతులతో జరుగుచున్న స్కూలు. ప్రతి సంవత్సరము అనేకులు ప్యాసగుచున్నారు.
All Subjects taught. Moderate fees:-
*Apply to:-* డి. శ్రీనివాసరావు,
Teacher - Director.
**(Ex-teacher:- RAMAKRISHNA Mission High School - MADRAS.)**


# శుష్క వాగ్దానాలుగాక వాస్తవిక దృష్టికావాలి

## ప్రతిపక్షాలు అవసరమేమైనా కాంగ్రెసే శరణ్యం!

(మొదటి పేజీ తరువాయి)

ఈ యెన్నికలలో కాంగ్రెసు విజయం పొందడమే దేశానికి శ్రేయస్కరమని నేను విశ్వసిస్తున్నాను. కనుక కాంగ్రెసు విజయం పొందాలని సహజంగా నేను కోరుకుంటున్నాను. అయితే, కాంగ్రెసుతరఫున కేవలం యెన్నికల ప్రచారానికై వచ్చిన ఏకోటుమాత్రం కాదు. మన స్వాతంత్ర్యోద్యమం ఇంకా ముగియలేదు. రాజకీయ స్వాతంత్ర్యసిద్ధితో అది సమాప్తం కాలేదు. దానితో మనం ఒక గమ్యంకే మాత్రమే చేరామన్న మాట. అసలైన మన గమ్యస్థానం మనకు చేరేవున్నది.

"కాంగ్రెసుకు ప్రజాహృదయాలలో పట్టాభిషేకం జరిగినంతకాలం అది ఎన్నికలలో ఓడితేనేమి? గెలిస్తేనేమి?

కాంగ్రెసును ఇప్పుడు అన్నిటికంటె పెద్ద ప్రమాదం యెదుర్కొన్నది. మనంపొందిన విజయమే మనల యెదుర్కొన్న ప్రమాదం. వ్యక్తికి గాని, సంస్థకు గాని విజయం కలిగినపుడు అది ప్రమాదంగానే పరిణమిస్తుంది.

"అందుకనే కాంగ్రెసువాదులు తప్పటడుగు లేస్తున్నారు. వారిలో చాలామంది స్వల్పమైన యోగ్యతకు ప్రాధాన్యమిచ్చేదం మొదలుపెట్టారు. ఈ కారణాలవల్ల, కాంగ్రెసు తాను పెట్టుకొన్న ఆదర్శాలన్నీ విస్మరించి, మూడవ్రతాన్ని కాలంలో చిక్కుకొని, ప్రజాసేవకానికి అన్ని విధాల దూరమైపోయి, కాటాల దృష్ట్యా, స్వార్థదృష్ట్యా ఆలోచిస్తూ, హీనస్థితికి దిగజారి పోయేందుకల్ల పెద్దదయింది. కాంగ్రెసువాదులు నిష్ప్రయోజనమైపోయి ఏమిచెయ్య దానికి తోచక తిమ్మిరి పడడంలో ఆశ్చర్యం లేదు.

కాంగ్రెసు కొన్ని సందర్భాలలో తప్పులు చేసి వుండవచ్చు. చాలాచోట్ల స్థానికంగా స్వప్రయోజనకరమైన ముఠాల చేతపడిపోయి వుండవచ్చు. తగాదాలవల్ల బలహీనమై వుండవచ్చు. చాలామంది కాంగ్రెస్ వాదులు సోమరితనంవలనవిస పనిచేయకపోగా తమకేదో లాభాలు రావాలని ఆశించుచూ వుండవచ్చు. అయినా కాంగ్రెస్ నిర్వహించవలసిన చారిత్రకకృషి యింకా వున్నదనే నా విశ్వాసం చిందించి. ఇందువల్లనే నేను నాకు మిగిలివున్న శక్తినీ కాలాన్ని కాంగ్రెసుకోసమే వినియోగించుతున్నాను.

ఇండియాలోని యితర పార్టీలపై నాకెట్టి ద్వేషభావం లేదు. ఇతరపార్టీలు ఎందుకు వుండరాదో నాకు బోధపడడంలేదు. అవి వుండవలసిందే. కాంగ్రెసు గాని, మరొక సంస్థగాని తన మాటకు తిరుగులేకుండా సంచరిస్తే ప్రమాదం వుంది, కాబట్టి ప్రతిపక్షం వుండాలి.

కాంగ్రెసుకు ప్రతిపక్షాలు ఎక్కడగా బయలుదేరాలనే నా అభిమతం.

నేడు దేశంలో ననేకాల పార్టీలు వర్ధిల్లుతున్నవి. ఈ పాత, కొత్త పార్టీలన్నీ వివిధ రాష్ట్రాలలో రకరకాల మార్పులకు కలయికలకు లోనవుతున్నాయి. ఒకదానితో ఒకటి ఒప్పందాలు చేసుకుంటున్నాయి. ఈకలయికలకు గాని, ఒప్పందాలకు గాని ఒక ధ్యేయమంటూ వుండడంలేదు; ఒకసిద్ధాంతం వుండడం లేదు. ఎక్కడచూచినా ఈపార్టీలమధ్య అసాధారణమైన కలయికలు కన్పడతాయి. కాంగ్రెసును వ్యతిరేకించడమే వీరి ఆశయం. అందుకు తమకార్యాలపై తాము నిలబడేశక్తి ఈ పార్టీలలో కొరతలేదు. అందుచేత ఇతరులకార్యాన్ని ఎవరు తెచ్చుకోవాలి. (నవ్వు) కాని పాపం, ఓడిపోయేటి వాళ్లు ఓరదలను వుండకేంటే బలమైన కెండేదాలు వని వీరికి తెలియదు.

ఎన్నికలలో గెలుపుకంటె, సిద్ధాంతాలలో సంపోరాటే పార్టీ కాంగ్రెసేనప్పు మరొకటి ఇంకేదీ యూరాలో లేకపోయిందే అని నేను చాలాసార్లు బాధపడ్డాను. సిద్ధాంతాలనుగురించి గొప్పగా మాట్లాడుతున్న కొందరే యెట్టి హీనపు మార్గములకైనా రాజీకి దిగజారిపోతున్నారు.

సోషలిస్టుపార్టీలోను, ప్రజాపార్టీలోను చాలామందిపై నాకు యెంతో ప్రేమవుంది. వారినిగురించి వ్యక్తిగతంగా నేను ఎంతమాత్రం యోచించడంలేదు. కొంతకాలంక్రితం నాయకా సహచరులే. తగి మరొకచోటకాలానికైనా వారు నాతో కలిసి పనిచేయాలనే నా కోరిక.

కాంతేత్తి కాంగ్రెసును విరసిస్తున్నారేకాని తాము చేసేదేమి, తమలక్ష్యాలేవో వారు వివరించడంలేదు.

నేను ఏ బాధ్యత లేనివానికి చేపు ఏ బాధ్యత స్వీకరించు అవకాశం లభించేమైనా చేసేవారికిని భావించకుండ ఏదేదో వాగ్దానాలు చెయ్యడం కులభం. ఈపద్ధతి మంచిదికాదు.

సోషలిజం ప్రవేశ పెడతామని, ప్రతి పరిశ్రమను జాతీయం చేస్తామని చెప్పడంతో సరిపోదు. సాధ్యాసాధ్యాల సోషలిజాన్ని దేశంలో ప్రవేశపెట్టాలేవుండి. అలా పరిశ్రమలను జాతీయం చెయ్యాలనివుంది. కాని ఎలాచెయ్యడమన్నదే పెద్ద ప్రశ్న? తాము పాలించబోయిన దానిని నాస్థితి పరిస్థితులదృష్ట్యా యోచించాలని నేను కోరుతున్నాను.

సుమారు ప్రజాకోటిలో పెద్ద విశేషమేమిటంటే చాలామంది విస్మరిస్తున్నారు. పెద్ద ఆశలేమి కీనిలో తెలియవచ్చునదనే మాట నిజం.

"దేశం స్థితిని, పరిస్థితులను, లోటులను వున్నది వున్నట్లుగా ఈ ప్రజానీక వివరిస్తున్నది. అదే దీనిలోని విశేషం. మనకున్న సాధనలేవో, అవి గాఢతతో తెలుసుకోకుండా చేయగలిగిందేమీలేదు. మన సంపదలు అధికాలుకాలను సాధారణ పరిమితం కనక వాటిని దృష్టిలో పెట్టుకొనే ఏ ప్రయత్నాలనైనా చెయ్యాలని వున్నాం.

> ### కమ్యూనిస్టుపోకడ ప్రమాదభరితం
>
> —నెహ్రూ
>
> *
>
> తెన్నాలి ఆశయాలు, ఆదర్శాలు కలిగియున్నా హింసా, దౌర్జన్య పద్ధతులకుదిగి కమ్యూనిస్టులు ఆశేష అనర్థాలు కల్పిస్తున్నారు. అనాదరణ, అల్లర్లకోను, విచ్ఛిన్నకర చాదీనే యేపాలచేయినా విఫలం గాకతప్పదు. ఎందువల్లనంటే జాతీయవ్యక్తి స్థిరత్వము ప్రాతిపదికపైనేని యేవిధానాలు ముందుకుపోగలేవు. కావున యెంత వున్నత ఆశయాదర్శాలు కల్గియున్నా ఆచరణలో కమ్యూనిస్టులు ప్రమాదభరితులు విచ్చిన్న మార్గముకే అవలంభించుటవల్ల వారి ఆశయాదర్శాలు కమ్యూ గాకతప్పవు.

## పిల్లలుగల బీద బ్రాహ్మణుని మొర

—

మాది చాలా బీదసంసారం. ఏ ఆధారమూ లేదు. ప్రయివేటు ఉద్యోగాలలో పొట్ట బూచడంలేదు. కన్న పిల్లలు పస్తులుంటే చూడ లేకుండావున్నాను. మాది ఆ త్రేయసగోత్రం, వైదిక బ్రాహ్మణులము (తెలగాణ్యులం). ఇటీవలే రాదిగ్రామంవారు, బ్రాహ్మణులలో సంతానములేనివారు పిల్లలను పోషించుకొని వృద్ధిలోకి తేదలచినవారు దయామయులు ఎవరైనాయుంటే మా పిల్లలను ఇచ్చుటకు సిద్ధముగాయున్నాము. కన్నకడుపు కాలుట్టి మరొకప్పుడప్పుడు చూదిపోవు అవసరమిదప్పు కక మాకు ఏవిధమైన సంబంధ లేకుండా తీసుకు పోవచ్చును. బిడ్డల వివరం (1) కృష్ణుడు 8సం. (2) శేషుడు, 5 సం. (3) రాము 3 సం.

ఇట్లు
—రావిపాటి హనుమంతరావు
బుచ్చిరెడ్డిపాళెం, నెల్లూరుజిల్లా.

---

# నెహ్రూ ఆంధ్రదేశ సంచారం

(మొదటి పేజీ తరువాయి)

నాయిసేవను సరిగా తెలిసి కు చేయకపోవడం దేశంలో ధ్యాస వచ్చినదనుకుంటారు కొందరు, గాఢ నాయిసేవమ్మ తేజాను ఎదిరించగా చాలా నియోజకవర్గాల్లో మొత్తం, పలుగురు ఆపార్టీ పార్లమెంటు స్థానాలకు పోటీ చేయగలరు. కొద్ది సీట్లుమాత్రమే కాంగ్రెసు అభ్యర్థికి ఒకేఒక అభ్యర్థి పోటీ ఏర్పడవచ్చు పోటీలేని సీట్లు ఉండనే ఉండకపోవచ్చును

ఈ పోటాపోటీల తోరణి చూస్తే కాంగ్రెసుకు ఆ వ్యతిరేకం కనిపించదు, సుమారు సీట్లు అసెంబ్లీలోను, పార్లమెంటులో సుమారుగా 25 సీట్లు అభ్యర్థులుగా చూస్తే అంచనా తేలుతుంది. కాంగ్రెసు వర్గాలలో కాంగ్రెసు వ్యతిరేక పక్షాల వివరం ప్రచారం చేస్తున్న విధాన్ని చూడబోతే కాంగ్రెసు బలాబలాలుకూడా తెలుసుకుంటున్నారు, ప్రజలు.

ఈ వాతావరణం సరిగా కనిపించే ప్రజల తమ మనోభావాలు ఒకవిధంగా రూపొందించుకోవటానికి పండిట్ నెహ్రూ ఆంధ్రదేశ సంచారం చేయబోవడంకూడా కాంగ్రెసు తర అభ్యర్థులకు అనుకూలంగాగలదు.

దీనితోడు రాష్ట్రీయ మంత్రులు ఎవరైను మొదలైన ప్రముఖులైనా, పాత ప్రముఖ సంఘములను పురస్కరించుకొని మా కొత్త ని ఆశలకు, అన్యోన్యతగా కనపడుచున్న కంటూ కాంగ్రెసుకు నాయకులందరూ సమర్థవంతమైన ఐక్య విధానము అవలంబించినట్టయితే గెలుపొందే కాంగ్రెసు అభ్యర్థులసంఖ్య యింకా పెరిగే అవకాశముంది.

---



## కాడెద్దుల రహస్యం తెలియని రాష్ట్రకాంగ్రెస్!

### వెంకటగిరి

# నిర్దుష్టమైన ప్రతిపక్షం ఒకటివుండడం అందరూ అభిలషించదగినదే!






పార్లమెంటు అభ్యర్థి రామచంద్రారెడ్డి, శాసనసభ అభ్యర్థి [illegible] గారల ఎలక్షన్ వాగ్దానాల [illegible]




## ఎలక్షన్లవరకు అన్నివాగ్దానాలు..

### నామినేషన్ల పరిశీలన

# దర్శిలో 3 కందుకూరులో 2 నామినేషన్ల కొట్టివేత:

# నెల్లూరు హరిజన నామినేషన్ రద్దు?

### గూడూరు

### నెల్లూరు

### కావలి

### కోవూరు

### కందుకూరు

# జిల్లాలో గోపాలరెడ్డిసంచారం

# కాంగ్రెస్ అభ్యర్థులకుప్రచారం

# నెల్లూరు లఘువార్తలు

« విమర్శకుడు »

ఆంధ్రపత్రికా కార్యక్రమాలు:- నెల 24 తేది సా॥ శాంతా విరచిత "ఆత్మార్పణము" ప్రదర్శింపబడెను.

బెంగాల్ నుండి శ్రీ గోపాలరెడ్డిగారు అనువదించియుండిరి. ఇప్పుడు ప్రదర్శించినది శ్రీ మునికుందరరామయ్యగారు ఇంగ్లీషునుండి అనువదించినది. ఇది ప్రోత్సహించదగినది.

29-11-51 సా॥ గొప్ప పాటకచ్చేరి జరిపిరి గాత్రము: బాల్లమూరి రామనాథశర్మ, ఫిడేల్: పాణ్యం గోపీనాథశర్మ, మృదంగం: యం. రామయ్యగారలు రసికుల కేలకు భూగ్యా[illegible] వారికి ఈ రణం పాత్రులకే భూపాల్యము.

• • •

కాంగ్రెసు రాజీనామా:- నెల్లూరుజిల్లా కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు పదవులు [illegible] సుబ్రహ్మణ్యం శెట్టిగారు తన కార్యవర్గ సభ్యత్వానికి రాజీనామానిచ్చిరి.

బ్లాక్ మార్కెట్ కేసులు:- నెల 22 తేది శ్రీ బాలాజీ స్టోర్సులో వాయిల్ గజం 1.కి రూ 2-0-0 లు చొప్పున అమ్ముతుండగా బ్లాక్ మార్కెట్ విరోధ పోలీస్ సర్కిల్, సబ్ ఇన్స్పెక్టరు వగైరాలు పట్టుకొని, పాదర్తి వెంకటేశ్వర్లుగారి మీద నేరారోపణ చేసిరి.

23 తేది సాయంత్రం సవాబుపేట బజారులో చీరలకు మల్లికార్జునశెట్టి చిల్లరగుడ్డ రూ 2-3-0 లకు అమ్మవలసియుండగా రూ 2-14-0 ల చొప్పున అమ్మినందుకు మల్లికార్జునశెట్టి, కేశవులు గార్లను అరెస్టు చేసి, జామీను మీద వదలిరి.

• • •

వీరంపల్లి కొట్లాట:- చాలకాలంగా ఈ గ్రామంలో పార్టీ ద్వేషాలు ప్రబలుతూండి 26 సాయంకాలం కొట్లాటకు దిగారని, గ్రామమునకు [illegible] పరిహార్యంమీద మాన్పించారని, తిరుగా ఇతర గ్రామాలనుండి మనుష్యులను పిలిపించుకొని కత్తులు బరిసెలతో 28 తేది కొట్లాటకు దిగారని, 8 మందికి బలమైన గాయాలు తగిలి హాస్పిటల్ కు తీసుకుపోయారని తెలుస్తున్నది. పోలీస్‌వారు కఠినచర్య తీసుకొందురు గాక!

• • •

గోపాలరెడ్డిగారు:- శ్రీ గోపాలరెడ్డిగారు నెల్లూరులో జరుగు యునైటెడ్ బస్ వర్కర్లు సమ్మెకాలానికి 2 తేది సాయంత్రం సత్యాగ్రహం చెప్పియుండిరి. ఇతర కార్యక్రమములల్ల అది రద్దు ఐనట్లు తెలుస్తున్నది.

• • •

బాలరాజుమహర్షి:- 27 తేది నెల్లూరు వచ్చిరి.

• • •

తిరువెంకట రెడ్డి:- నెల్లూరులో ప్రసిద్ధులుగా వుండిపోయిన తిరువెంకటరెడ్డిగారు 24 తేది రాత్రి [illegible] హృదయచలనం ఆగిపోయి మరణించిరి. వీరి కుమారుడైన మన జిల్లా బోర్డు దలాయి రెడ్డిగారి కుటుంబీకుడైన హైకోర్టు ప్లీడరు ఇంజనీరు వారు గోపాలకృష్ణారెడ్డిగారు వివాహమాడిరి.

• • •

పోలీస్:- ఇప్పుడు బస్సులవాళ్లు సామాన్యం — ఓవర్‌లోడ్ చెయ్యడంలేదు. గూడూరు సైదాపురం, పొదలకూరు బస్సులో 21 తేది రద్దీగా వున్నదని తెలిసికూడా, ముగ్గురిని ఎక్కించుకొనిపోవడం నేరమని [illegible] ఓవర్‌లోడ్ చెయ్యడము అని కద్దుకు తరుపున వాదించాలని పోలీస్ రే పోత్సహించడం విచారకరం.

• • •

డబ్బుగిరాకీ:- జనంలో డబ్బుకు గిరాకీ ఏర్పడుతున్నది. అందుకలన వస్తువులకెలలు కూడా తగ్గిపోతున్నవి. నెల్లూరుజిల్లాలో పీడి తాకుడు జాస్తిగా వున్నది. పైగా మీద దాదాపు 1½ కోటి రూపాయలు నిల్చిపోయి యున్నవి. సైకెన్ను 60, 60 లక్షలదాకా కొండల వ్యాపారంమీద యిచ్చేసు పెట్టబడి పెట్టియున్నారు. ఏటీ యీసంవత్సరం యీ వ్యాపారంకూడా తగ్గించివారుకేంది! ఈరెండు కారణాల్లో వడ్డీరేటు పెరిగిపోయింది. పంటల వినియోగంకూడా అస్తోపిస్తుగానే వున్నది. గనుక ప్రజలు జాగ్రత్త పడుదురు గాక.

## నామినేషన్లు

(6, 7, పేజీల కొంవ)

ఇచ్చిన రాజీనామా అంగీకరించబడలేదని అందువల్ల అతనినామినేషన్ చెల్లదనే ఆక్షేపణపై నిర్ణయానికి 30 తేదికి వాయిదా వేయబడింది. తక్కిన అందరి నామినేషన్లు అంగీకరించబడినవి.

కావలిలో, ఉదయగిరి అభ్యర్థి గోపాలరెడ్డిగారిపై నామినేషన్ ప్రకాశంనియోజకవర్గం తెచ్చిన ఆక్షేపణ త్రోసివేయబడింది. కావలి అభ్యర్థి శిబాల దశరథరామరెడ్డిగారి అవిధత్తమ్ముడు కంట్రాక్టరని, అందువల్ల అతని నామినేషన్ చెల్లదనే ఆక్షేపణ త్రోసివేయబడింది, ఆత్మకూరు, కావలి, ఉదయగిరి, కోవూరు నామినేషన్లన్నీ అంగీకరించబడినవి.

కందుకూరులో; ప్రధుత్వంవద్ద జీతం తీసుకుంటున్నారనే ఆక్షేపణపై శాసనసభ్యులు నన్నూరు, పెరుమాళ్ళ నాయుడుగారి దరఖాస్తుల నిర్ణయం ఈరోజుకు వాయిదా వేయబడినది. కందుకూరు ప్వ రెండు అభ్యర్థులు కుంచాల మల్ల య్య, బత్తుల సుందరరామిరెడ్డి నామినేషన్లు కొట్టివేయబడినవి.

దర్శిలో వినుకొండపేర్లు వనూరుదేవులైదనే సాంకేతిక కారణంగా పోవలసిన అభ్యర్థి ఉలవా వెంకటేశ్వర్లు, ప్రజాపార్టీ అభ్యర్థి గురవ్యనాయుడు, స్వతంత్ర అభ్యర్థి సుందరరామరెడ్డిగార్ల నామినేషన్లు చెల్లదని త్రోసివేయబడినవి, తక్కిన నామినేషన్లన్నీ అంగీకరించబడినవి.

## కాలజ్ఞానతత్వాలు

... రామానాయుడు ...

కష్టము చేసినను కడుపు నిండుకు కూడ
కమ్యూనిస్టులంటు కలిసినారు
కాంగ్రెసు మీద కష్టపడుతున్నారు
కళ్యాణాధిపులు, వినరా!

ఆరు వర్షములు అలవడిన్నారు
వారికి, పైర పంటలెల్ల,
పాలకులెటువంటి బాధ్యతలో గమనించ
విశ్వదాభిరామ, వినరవేమ!

ఎలక్షన్ల బజరేలం యేలిని లక్షలు
పోగు పోశున్నారు కడుపులెల్ల.
పంటలేమి తగ్గె, ప్రజలేమి పేదరికం,
విశ్వదాభిరామ, వినరవేమ!

ధాన్యదారులు ప్రధానంగా పర్మిట్ల
లేక తేకములు తిని తిని
పేదవాళ్ళకు కాంట్రు, లావులు అమ్మించె
విశ్వదాభిరామ, వినరవేమ!

కాంగ్రెస్‌లో పే రాజ్య పాలన రీతి
కొండంటి ఆశలు తూర్పు నిలిచి
మన ప్రభుత్వమెంతో మున్నన బరాకి!
విశ్వదాభిరామ, వినరవేమ!

## ఎ. యస్. కృష్ణ

ఈయ ఎలక్షన్ ప్రచారానికి పువురాగలదని శాసనమ్మయనిస్టుల ఎ. యస్. కృష్ణగారు విచ్చేసినారు 29 తేది నెల్లూరు కాలేజి మైదానంలో పెద్దసభజరిగింది. ఆయన చెప్పినదంతా రష్యాలో అన్నీ స్వదేశీమస్తువులనే వాడుతారు, ఇప్పుడే పంపిస్తారు, కరువునుండా తింటారు అని చెప్పారు, మనదేశంకూడా 1960 కల్లా ఆస్తికి రాగలదని వాకృచ్చారు. 37 సంవత్సరాల కిర్వాత స్వయంపోషకం గా వున్న రష్యాకంటే అనతికాలంలో కే—అంటే స్వాతంత్ర్యం పొందిన 15 సంవత్సరాల లోపుగానే—మన దేశం ఆస్తికి రాగలదని కృష్ణ చెప్పడం గమనార్హం! వాదనకు దేశానికి ద్రోహిస్తే, అధికారం వివదంగా చానమెంచింది! బెజవాడ రామచంద్రారెడ్డిగారు అధ్యక్షతవహించడంలో, ఎన్నికల సమయంలో అందరికి కనబడేవారికే పురోక్యం తప్పితే తేకేవుండ దేమో!

కడపటి వార్తలు

## ఉపసంహరణలు

గూడూరులో చెలేటి గోపాలరెడ్డి అభ్యర్థిత్వంపై వచ్చిన ఆక్షేపణ త్రోసివేశారు.

• • •

ఉత్తరపార్లమెంటు అభ్యర్థి సానిబోమ్మ మాలకొండారెడ్డిగారు పుపసంహరించుకున్నారు

• • •

రాపూరుస్థానంలో దాసరి కేవి సుందరరామానాయుడు, కంచెకట్టె వెంకటరత్నం, పయిడాల దశరథరామరెడ్డి, బట్టేపాటి రామిరెడ్డిగారలు పుపసంహరించుకుంటారట. కట్టాభిరామరెడ్డి, లక్ష్మీనారాయణగారుకూడా పుపసంహరించుకోవచ్చు.

• • •

వెంకటగిరి నియోజకవర్గంలో యం. రంగారెడ్డిగారు పుపసంహరించుకున్నారు.

• • •

గూడూరులో లింగారెడ్డి వెంకటరెడ్డిపోకల వేటుగోపాలనాయుడు గారలుకూడా ఉపసంహరించుకోవచ్చునని తెలుస్తున్నది.

• • •

నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి తేజావాం నామినేషన్ త్రోసివేయబడింది.


## 420 అంకణాల స్థలం అమ్మకం

మునిసిపల్ ఆఫీసు ప్రక్కనుండే 420 అంకణముల భూస్థలం అమ్మబడును.

వివరములకు :-

నెల్లూరు. గుండాల పేరారెడ్డి.

మావద్ద క్రొత్త రకములతో, నవీనపద్ధతులలో ఎనామిల్ రంగులతో యినుప పెట్టెలు, బీరువాలు, క్యాష్ పెట్టెలు వగైరాలు గ్యారంటీగా చేసి యివ్వబడును.

K.S.Y.D కొండేటి సుబ్రహ్మణ్యం, యేల్చూరు దొరస్వామిశెట్టి అండు కంపెని. 201, గోవిందప్పనాయకవీధి - మదరాసు-1.

గనో క్స్వల్
అన్నిసెగలకు గంటలలో గుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

## ఎలెక్షను అసలు ఖద్దరు

మా శాఖ వస్తుభూరులో పొలపరపు గోవిందరావుగారిచే తయారు చేయించబడిన ధోవతులు — వర్టింగులు శరతకములు — వర్టింగులు — నాణ్యమైన కోట్ల వర్టింగులు — గర్వస్వేంటుచే పైకెన్ను పొందిన, నమ్మకముగా నాణ్యమైన కేట్లకు విక్రయించబడును. ఎలక్షను సమీపించినది. ఈ సందర్భమున కావలసిన శుద్ధ ఖద్దరుజండాలు, టోపీలు — తక్షిలు సహా విక్రయించబడును. ఒకసారి రండి.

సాధు సుబ్బరాయుడు * ట్రంకురోడ్డు — నెల్లూరు.

## క్రొత్తసరుకు ★ ఇప్పుడేవచ్చింది

చలికాలంలో కావలసిన అన్నిరకములైన దుస్తులు

రగ్గులు - బ్లాంకెట్లు - స్వెటర్లు - బనీనులు - కంబళ్ళు, బూనీసులు - ప్లానల్ షర్టింగురకాలు ఇంకా ఎన్నో

ఇవి గాక

అనేక రకముల చీరెలు — ధోవతులు — మీరు కోరిన షర్టింగులు — సూటింగులు — సిల్కులు అన్నియు మావద్ద యున్నవి.

ఒకసారి దయచేయండి.

చిన్నబజారు : లక్ష్మీస్టోర్సు : నెల్లూరు

సుప్రసిద్ధ బట్టల అంగడి

# పల్లెటూళ్లు

## కోడూరుస్టోరు

గతవారం ప్రకటింపబడ్డ ఆసక్టేట్ విషయం విచారించగా తెలిసిన సమాచారం యిది:

"అసలు సక్రేట్ వచ్చిన గోతాలు చెడిపోగా, క్రొత్తవి స్టోరువారు కొంటూ అదీగాక సక్టేట్ మూట పెల్లూరులో కూడా పడవోసు రూపాయలచిల్లర ఒకబస్తా, పదునెనిమిది రూపాయల చిల్లర మరొకబస్తా అమ్ముతున్నారు. ఆసుఖకీరుమీద బస్తా వెలకలిపి, అతను ప్రాథేయపడితే యిచ్చారు. రిల్లుప్రాసెస్ అందువల్ల తిరిగి వాపసు తీసుకోడానికి వీలులేక పోయింది. ఇంతకుమించి స్టోరులో తప్పేమి జరగలేదు."

మేము పెల్లూరులో విచారించగా, 112 పౌనుల సక్రేట్‌బస్తా రు 19-0-0 అని తెలిసింది. ఇక్కడే 19 రూపాయలైనప్పుడు, క్రొత్తబస్తాతో కలిపి ఆ పెద్దమనిషికి పదునాల్గు రూపాయల కెట్లావస్తుందో మా కర్థం గావడం లేదు. ఇకమీదనైనా ప్రజాసంస్థలపై ఇలాంటి అపవాదాలు వెయ్యకుండడం భావ్యంగావుంటుందని మా హెచ్చరిక — స. అ. రై.

## వాసిలి దానం

తిండికి అగచాట్లు పడుతున్న సన్నజనానికి మున్సిఫ్ వరసరనాయుడు గారు తలా కాస్త ధాన్యం ఉచితంగా ఇచ్చిపోయారు. రమ్యావిట్లు అభ్యర్థులుగా పోటీచేయబోతున్న కొండయ్య, రఘునాయ్యల సోదరుడుమాత్రం గింజ బయట పెట్టడు. ఇతరులకైతే ఏమైనా వుపన్యాసమిస్తున్నాగాని, తమకు దానిని వర్తింపజేసుకుంటే ఎట్లా!

## కావలి కాలేజి యూనియన్

ఆ యూనియన్ ఆధ్వర్యాన 21 తేదీ కాలేజిలో సభజరిగింది. అధ్యక్షులు శ్రీ బి. రాధాకృష్ణ బి కాం (ఆనర్సు) గారు చిత్రపరిశ్రమపై వుపన్యసిస్తూ, మన చిత్రపరిశ్రమ గొప్ప పరిశ్రమలలో మూడవదనీ, దీనివల్ల ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయంకూడా వస్తున్నదని. కాని ఇటీవల విడుదలౌతున్న చిత్రాలు విజ్ఞానదాయకంగాగాక, చెత్తగావుంటున్నవని, ఈ విషయంలో సెన్సారుబోర్డువారు కఠినంగా వ్యవహరిస్తే, ఇది ప్రజలకెంతో వుపయోగకారియని తెలిపిరి. — ఇ. వసంతకుమార్.

## ఉదయగిరి తాగుడు

23 తేదీ షేక్ జాఫర్‌సాహెబు వారు సారాయిసీసాలను రాగులబస్తాలో పెట్టుకొని తెస్తుండగా ఉదయగిరి సబ్ యిన్స్పెక్టరు పట్టుకొని, అతన్ని అరెస్టుచేశారు.


### యోగ రత్నాకరము

ఆయుర్వేదోగ్యములు గోరువారందరు చదువదగినది.

వెల — ద్వితీయసంపుటము రు 13/-

పుస్తకములు ప్రత్యేకము

డాక్టర్ ఏటూరు శ్రీనివాసాచార్యులు

కందుకూరివీధి — నెల్లూరు.


మాటికి, కోటికి ఒక్కోకేసు పైనా పట్టుకొంటున్నందుకు పోలీసును అభినందించాలిగదా!

— పల్లెకొండ ఓబయ్య.

## అలిమిలి చెరువు

ఆయుకు సంవత్సరాలకుగా కొన్న 18, 19 తేదులలో మంచివర్షంపడినీ చెరువునిండింది. కాని ఇంతకాలం చెర్లో నీళ్లులేనందున కట్ట మంచిస్థితిలోలేదు. ప్రభుత్వం వెంటనే మరమ్మత్తు చేయించవలెను.

— దొడ్లా జనార్దనరెడ్డి.

## వాకాడు వర్షం

ఈ ప్రాంతంలో 18, 19 తేదీలలో 15, 16 పదున్ల వర్షం కురిసింది. కల్లూరు, దుగరాజపట్నం, మెట్టు, కొండాపురం, వాకాడు, కోగిలి, ఎల్లసిరి, మల్లాంచెరువులునిండాయి. రూపిలిచెరువు సగంనిండినది. కాని పైర్లు మాత్రం ఎండిపోయ్యాయి.

ఈశ్వరవాక, ఎల్లసిరి, చిట్టమూరు వగైరా గ్రామాలలో అగ్నిపంటవుంటుంది. — ఓ. వి.

## మడమనూరు పంటల స్థితి

18, 19 తేదులందు పదిదుక్కుల వర్షం పడింది. చెరువు మాత్రం పూర్తిగా నిండలేదు.

ఈ సంవత్సరం పెందట్లో పెట్టిన వరిపైరు వర్షం లేనందువల్ల ఎండిపోయినది. తర్వాత కొన్నిపైరు చెడితే ఇక మిన్నటి వర్షానికి చిగురిస్తున్నది. దీనివల్ల రైతులకు చాల నష్టము. వచ్చే సంవత్సరం ఎం. జి. బి. బ్రతుకవలెనో తెలియకున్నది.

— తలిసేటి పిచ్చిరెడ్డి.

## ప్రాథమిక చికిత్స శిక్షణ

ఉపాధ్యాయ కేంద్రం ఆధ్వర్యాన ఫస్టు ఎయిడ్ శిక్షణ తరగతులు నడుప దలచాము. ప్రవేశ రుసుము రూ 10 లు 15-12-51 తేదీ లోపల పంపగలవారు నా అడ్రసుకు దరఖాస్తు పంపుకోవచ్చును. శిక్షణ తరగతులు ఎప్పుడు ప్రకటింపబడేది తర్వాత ప్రకటింపబడును.

— వి. వెంకటసుబ్బయ్య, కార్యదర్శి.

## బద్వేపల్లి రేషను

రలీఫ్ షాపు వున్నదిగాని, రేషన్ మాత్రం పేదలకు అందలేదని, ఒకరు వ్రాస్తున్నారు. ఆకమిటీలో ఫీర్యాదు నష్టము అధికారులు విచారించడం బాగుంటుంది.

## ఇందూరుపల్లెలో కలరా

గూడూరుతాలూకా ఇందూరుపల్లి గ్రామంలో ఈనెల 2 తేదిన కలరావల్ల నలుగురు స్త్రీలు, ఒక పురుషుడు చనిపోయ్యారు. ఇంకా ఒకమనిషికి తగిలివున్నది. గ్రామాధికార్లు శ్రద్ధ యిచ్చినట్లు కనబడదు. హెల్తుశాఖవారు వెంటనే ఇనాక్యులేషన్ చేయవలసియున్నది ప్రార్థన. — ఒక రైతు.

# ప్రజా సేవకు నాకు అవకాశం కలుగజేయండి!

### ఆత్మకూరు నియోజకవర్గ ఓటర్లకు కాంగ్రెస్ అభ్యర్థి తిరుపతినాయుడుగారి విజ్ఞప్తి

జనవరి 2 తేది జరగబోవు ఎన్నికలలో ఆత్మకూరు నియోజకవర్గానికి కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయింపబడ్డాను.

నేను మీకందరకు పరిచితుడనే గనుక నా విషయమై నేను విశేషించి చెప్పవలసిన అవసరంలేదు. నేను మీతోపాటు ఒక రైతును. స్వార్థపరుడను గాను. శక్తివంచనలేక నాపోటి ప్రజలకు సేవచేయుచుండువాడను.

ఆత్మకూరు హైస్కూలు స్థాపనకు, నా మిత్రుల సహాకారంతో, నేనెంత కృషిచేసినది మీకు తెలియనిది కాదు.

కృష్ణా పెన్నారుప్రాజెక్టు విషయంలో సోమశిలవద్ద ఆనకట్ట కట్టరాదని అధికారులు మన ఇంజనీయర్లు అభిప్రాయపడి ప్రాజెక్టు నిర్మాణ కృషి విరమింపబడివుండగా, నేను, ప్రకాశం గారు ప్రధానిగా, కన్నలకంటి రాఘవయ్యగారు పార్లమెంటరీ సెక్రెటరీగావున్న కాలంలో, రాఘవయ్యగారిని మద్రాసులో కలుసుకొని, వారిని ప్రోత్సాహపరచి రామపాదసాగర ప్రాజెక్టు పరిశీలనకు వచ్చియుండిన అమెరికన్ ఇంజనీర్లు సోమశిలకూడావచ్చి ఈ ఆనకట్ట విషయంకూడా పరిశీలించవలసినట్లు ప్రభుత్వం చేత ఉత్తర్వుచేయించాను. తత్ఫలితముగ ఇంజనీర్లువచ్చి, పరీక్షించి బ్రహ్మాండమైన ఆనకట్ట అయినా సోమశిలవద్ద నిర్మించవచ్చునని అభిప్రాయమును తెలిపిరి. ఆనాడు జరిగిన కృషే, నేడు ప్రాజెక్టుపని అమలుజరుగుచుండుటకు కారణమని మనవిచేస్తున్నాను.

అమెరికన్ ఇంజనీర్లేగాక, నీటి పారుదల శాఖామంత్రి శ్రీ భక్తవత్సలంగారుకూడా సోమశిల వచ్చుటకు రాఘవయ్యగారిద్వారా ప్రయత్నించి, వచ్చునట్లు చేసితిని. ఇప్పుడు సోమశిలవద్ద పనిచేయుచుండు యింజనీరింగు ఉద్యోగస్తులు ప్రథమంలో యిచ్చుటకు వచ్చినప్పుడు వారికితగిన సౌకర్యములను నా స్వంతఖర్చులతో చేసితిని. ఈవిధంగా సోమశిల ప్రాజెక్టు పనికి కృషిలో అధికభాగం నాకు చెందివున్నదని దృఢముగా చెప్పగలను.

కావున, మీరందరూ మీ ఓట్లను నాకు యిచ్చి మీ ప్రతినిధిగా శాసనసభకు పంపిన ఎడల సోమశిలప్రాజెక్టు, ఇతర రైతుసమస్యలతో నా శక్తికొలది సేవచేయగలను. నాకు మీ ఓట్లనిచ్చి మీకు పునః కృషిచేయుటకు అవకాశం కలుగజేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

— గంగవరం తిరుపతినాయుడు.


### కాల్షిలో

బాల సంరక్షణి





### కుష్ఠు — బొల్లి

వగైరా మేహచర్మపు — సెగ — సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స

క్యాటలాగు ఉచితం.

జి. వి. రెడ్డి & కో., [రిజిష్టర్డు]

"ఆయుర్వేదశ్రమము"

గోపాలపురం :: తూర్పుగోదావరి.



### జీవాంజన్

తలనొప్పి, రొమ్మునొప్పి, ఒళ్లు నొప్పులు, వాతనొప్పులు. కీళ్ళ నొప్పులు, బెణుకులు, గొంతు రాపు, దగ్గులకు అమోఘమైనది. అన్ని అంగళ్ళలో దొరకును.



### పక్షవాతమునకు

PARALYSIS CURE

వాడినందున పనిచేస్తుంది. ఆవ్యాధి నుండి మిమ్ముల విముక్తుల చేస్తుంది. దిగులుపడ వలసినవసరంలేదు. వారంమందు. రు 7/- లు

బొమ్మా కేశవులు,

పక్షవాత (స్పెషలిస్టు) - పంతులు - నెల్లూరు.


### కావలి డి॥ ము॥ కోర్టులో

O. S. No. 333 of 1951.

కేతిరెడ్డి వెంకారెడ్డి ... — వాది.

ఆనం కోటారెడ్డి ... — ప్రతివాది.

యీ నెంబరువారి ప్రతివాదిపైన రు 409-3-6 లకు ప్రోనోటుమీద దావా చేయగా ప్రతివాదికి నోటీసునిమిత్తం వాయిదా 19-12-51 తేదికి అయియున్నది. అందుపై ప్రతివాదికేమైనా ఆక్షేపణలు పైకోర్టులో పగలు 10 గంటలకు తెలుపుకోవలెను.

— వంగోలు కిష్టారావు — ప్లీడరు.


### మీ పశువులకు మంచి మేపాడు బీడు

(దక్షిణపు కంచ)

వివరములకు:

బంధువు నరసింహమూర్తి.

బి. ఏ. బి. యల్.

జవహర్‌లాల్ రోడ్డు - నెల్లూరు

# నైజాంలో పేదప్రజలకు కాంగ్రెస్ భూదానం

—)(—

### అభ్యర్థినిపై దౌర్జన్యం!

వరాయి నియోజకవర్గ నివాసి శ్రీమతి శాంతాబాయి (కాంగ్రెస్) నైజాంలోని అర్మూరు నియోజకవర్గంలో నామినేషన్ వేయబోతే వారు ఆమెపైబడి రక్కారు!

ఈ దుష్కృత్యమంతా ఒక పెద్ద కేతర్యం ఇంకా యీ అర్మూరు నుండి ప్రస్తుతములకు సాక్షులు గాబోలు!

\+ + +

### పార్లమెంటుకు 426 మంది

చెన్నరాష్ట్రమందలి పార్లమెంటుకు ఎన్నుకోవలసిన 62 స్థానాలకు 425 నామినేషన్లు దాఖలైనాయి.

ఐతే ఎలక్షన్ ఖర్చుల క్రింద ప్రభుత్వ బొక్కసంలో పెద్ద తొర్రపడదన్నమాటే!

\+ + +

### నెహ్రూకు అర్గురు

జవహర్‌లాల్ నెహ్రూ నియోజకవర్గంలో, ఆయనకు పోటీగా అర్గురు నామినేషన్లు దాఖలు చేశారు. వారిలో ఒకరైన - రాజాజీని ఆడతానన్న - హిందూమహాసభ కట్టే నెహ్రూ నామినేషన్ రద్దు చేయించమని హైకోర్టులో దావా వేశారు. కాని దావా కొట్టేశారు.

\+ + +

### కాంగ్రెసుకు ముస్లింలీగ్ మద్దతు

బొంబాయి అసెంబ్లీలోని ముస్లింలీగర్లు జనరల్ యెన్నికలలో కాంగ్రెసుకే బలపరచాలని తీర్మానించుకున్నారు. ఇతర ప్రాంతాల వారికిది ఆదర్శప్రాయమవుగాక!

\+ + +

### సీటుకు ఐదుగురు

బొంబాయి రాష్ట్రంలోని కర్నాటక ప్రాంతంలో ఒక్కొక్క అసెంబ్లీ సీటుకు సగటున ఐదుగురు, పార్లమెంటు సీటుకు నల్గురు నామినేషన్లు వేశారు.

47 అసెంబ్లీ స్థానాలకు 225 గురు, 7 పార్లమెంటు స్థానాలకు 29 మంది నామినేషన్లు దాఖలు చేశారు.

\+ + +

### బీహార్‌లో 3000 దరఖాస్తులు

బీహార్‌లో 330 అసెంబ్లీ స్థానాలు, 55 పార్లమెంటు స్థానాలకు కలిసి మొత్తం 3000 నామినేషన్లదాకా దాఖలైనాయి. 17 రాజకీయపార్టీలు పాల్గొంటున్నాయి ఇక్కడ.

చిన్న రాష్ట్రానికి చిన్నన్ని దరఖాస్తులన్నమాట!

\+ + +

### సోషలిస్టు-అంబేద్కర్ కూడి!

బొంబాయిలో సోషలిస్టు - అంబేద్కర్ పార్టీలకు రాజీపడింది. బొంబాయి నగరంలో సహా సంయుక్త మహారాష్ట్రవాదుల ప్రధాన కేంద్రంగా యీ ఐక్యత కుదిరిందట!

\+ + +

# ఉత్తర ప్రదేశ్‌లో అలాహాగల ఎలెక్షన్ పోరు!

ఉత్తరప్రదేశ్‌లో అలా-హాగల యెలెక్షన్ పోరు సాగేట్టుంది. భర్త ఒక నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థిగా నిలబడితే - యింకో నియోజకవర్గంలో భార్య సోషలిస్టు అభ్యర్థిగా నిలుస్తుంది.

కృపలానీ దంపతులది మాత్రమే యీ పాలుపొచ్చులులేని వ్యవహారంలావుంది. యిద్దరు ఒకే పార్టీతరపున చెరొక నియోజకవర్గంనుండి పోటీ చేస్తున్నారు, మన రంగా దంపతులవలె.

\+ + +

### ఉత్తరప్రదేశ్‌లో స్వతంత్రులు తక్కువ!

ఉత్తరప్రదేశ్‌లో సీటుకు సగటున ఐదుగురు పోటీ చేస్తున్నారు. ఇక్కడ మొత్తం 3000 నామినేషన్లు పడ్డాయి. అందులో స్వతంత్రులు 750 మందే. ఈ రాష్ట్రంలోని 3 కోట్ల మంది ఓటర్లు జనవరి 22 నుండి 31 వరకు జరిగే పోలింగ్‌లో పాల్గొంటారు!

\+ + +

### కాంగ్రెస్ కలుపుతీత!

ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌లోని కల్లుపుగంతా ఏరిపారవేస్తానన్నాడు నెహ్రూ.

ఒక సమయంలో ఒకేపని సాధ్యంగాని, కలుపుతీత, యెలెక్షన్ పంట అనే రెండూ యిప్పుడు సాధ్యం గావుగదా మరి?

\+ + +

### సౌరాష్ట్రంలో సూటిపోటీ?

సౌరాష్ట్రం అసెంబ్లీ 60 స్థానాలకు కాంగ్రెసుతో ఖేదూత్ సంఘం (రంగావర్గం) 33 స్థానాలలోను, మిగిలిన స్థానాలలో కృపలానీ ప్రజాపార్టీ కాంగ్రెస్ నెదుర్కొంటున్నాయి!

దేశం మొత్తంమీద యీ ఒక్క రాష్ట్రంలోనే యీ సూటిపోటీ!

\+ + +

### బెంగాల్‌లో కాంగ్రెస్ విజయం!

పశ్చిమ బెంగాల్‌లో ఒక కాంగ్రెసు మాజీ అభ్యర్థి పోటీలేకుండా ఎన్నికైనాడు. ప్రత్యర్థుల నామినేషన్ పత్రాలు రద్దుకావటంతో!

\+ + +

### నైజాం కాంగ్రెస్ ఎలెక్షన్ ప్రణాళిక

కాంగ్రెసు జనరల్ యెలెక్షన్ ప్రణాళికతోపాటు, నైజాం స్టేట్ కాంగ్రెసు ఒక ప్రాంతీయ ఎన్నికల ప్రణాళిక విడుదలచేసింది. దానిలో ముఖ్యాంశాలు (1) నైజాము సంస్థానాన్ని భాషాప్రయుక్తంగా విభజించి, ప్రక్కనున్న రాష్ట్రాలలో ఆ భాగాలను కలపటం; (2) దున్నేవానికే భూమి అనే సిద్ధాంతంపై వ్యవసాయసంస్కరణలు చేయటం ముఖ్యమైనవి.

\+ + +

### సామ్యవాదిషేనేనేవి రఫీగ్రూప్!

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు అభ్యర్థులలో హెచ్చుమంది పంత్ మనుషులేనట! ఇంతకాలం కాంగ్రెసులో వెన్నుపోటుగా పైకొచ్చిన రఫీగ్రూప్ యీ దెబ్బతో నామరూపాలు లేనైపోయిందట!

ఇకా కాంగ్రెసులోనూ కిద్వాయ్ తాను త్రవ్వుకున్న గోతిలో స్వయం పోవ పడున్నమాట!

---

### ఎలక్షన్ చరిత్ర

(3 పేజి తరువాత)

వహారాలనుబట్టి ఆ ప్రక్రియను ప్రయోగిస్తూనే వున్నారని" మనం చెప్పుకలసివుంటుంది.

కాంగ్రెసులో అప్పుడప్పుడు చేరుతూవుండే కల్మషం కడిగివేయటానికి గాంధీజీ ఆచరించిన ప్రాయోపవేశాలను నేడు కొత్తగా చేపట్టిన అవసరంలేదు; ఆ ప్రాయోపవేశాల అగ్నినుండి కాంగ్రెసు తప్తకాంచనమై తళ్ళుక్కుమన్నట్లు చేరింది.

సర్దార్ పటేల్ పటుతరమైన పర్యవేక్షణలో కాంగ్రెసు దుష్ట విముక్తం అవుతూ వచ్చింది. అంతేకాదు; కాంగ్రెసులో క్రమశిక్షణ, కట్టుబాట్లు అచంచలమై వెలిగాయి. పోతే, నెహ్రూజీ, సంవాలనలో కాంగ్రెసు దేశవిఖ్యాతి నే గాక, అంతర్జాతీయ ఖ్యాతినికూడా ఆర్జించింది—

కాబట్టి, పటేల్ లేకుండా ఈ సమయంలో కాంగ్రెసును పునీతం చేయవలసిన బాధ్యతను నెహ్రూజీ ఎలా నిర్వహించుకుని వస్తున్నారో ఇటీవలి చరిత్ర ప్రతిబింబిస్తోంది—

కాగా, కాంగ్రెసు ఆశయాలపరంగానూ, ఆచరణపరంగానూ అనుపమానమైనది; అద్వితీయమైనదీ అని చెప్పడంలో అత్యుక్తి లేదు—

మహదాశయాలను ప్రకటిస్తూవుంటే సంస్థకు 'ప్రాణం' కలుగుతుంది. ఆ ఆశయాలను కార్యరూపంలో అనుసరించుకుంటూ పోతున్నకొలదీ ఆ సంస్థకు 'జీవం' వస్తూవుంటుంది. అలా జీవాన్ని శక్తిని పెంపొందించుకున్న సంస్థకు పతనంలేదు; తాత్కాలికంగా ఏవో కొన్ని పరిస్థితుల ప్రాబల్యంవల్ల కొన్ని అవాంతరాలు వచ్చిపడినా, సజీవమైన సంస్థ మబ్బులనుండి బయటపడిన చందమామవలె ప్రకాశిస్తుంది—

కాంగ్రెసు నేడు అట్టి స్థితిలోవుంది. అది అచిరకాలంలో వెలుగును వెలుగకమానదు. తాత్కాలిక ధోరణులు, విమర్శలు బుద్బుదప్రాయాలే!

వ్యక్తి విలువను పెంచి, వర్గవైషమ్యాన్ని ఇనుమడింపజేసిన కాంగ్రెసు ఒక్కటే ప్రజాస్వామ్యాన్ని సుప్రతిష్ఠం చేయగలదు! ఆశయాలుగాని, ఆచరణగాని లేని ఇతర పక్షాలు కాంగ్రెసునుమించి చేయగల్గినదిలేదు—అందుకే మన అభివృద్ధి క్షేమంగా సాగాలంటే మనకు కాంగ్రెసు ఒక్కటే శరణ్యం.

---





## సిద్ధమకరధ్వజము

( ఔషధరాజము )

దీనిని సేవించినయెడల అగ్నిమాంద్యము, పరిణామశూల, క్షయ, అన్ని విధములైన కుష్ఠములు, కంఠవ్యాధులు, వుండవృద్ధి, బోదకాలు, నాడీక్షీణము (నారికురుపు), గుదవ్యాధి, భగందరము, సమస్త వాతవ్యాధులు నశించును.

మంచి జఠరదీప్తినిచ్చును. వీర్యవృద్ధి కలిగించుటలో అసమానమైనది. ముసలితనంబాపును. జ్ఞాపకశక్తి కలిగించును. సమస్తవ్యాధులను నశింపజేయు రామబాణ ఔషధం. ఎక్కువ పథ్యములేదు. తక్కిన వివరములు మందుతో పంపబడును.

వారంరోజులకు సరిపడు మందు రు 10 లు. వి. పి. ఖర్చులు ప్రత్యేకము.

రక్తపుపోటు — పక్షవాతము మున్నగు వ్యాధులకు ధారా పొందలైన యిలవారు శ్రమలు చికిత్సలు చేయబడును.

—: వివరములకు :—

డా॥ జె. నారాయణయ్య, L. I. M

శ్రీ ఇండియన్ ఫార్మస్యూటికల్స్,
(గవర్నమెంటు రిజిష్టర్డ్)
నెం 165 రు, తిప్పరాజువారివీధి—నెల్లూరు.

## శ్రీవాణీ బుక్ డిపో

న్యూస్‌పేపర్సు అండ్ బుక్‌సెల్లర్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు.
అన్ని విధముల స్టేషనరీసామానులు,
అన్ని రకాల పుస్తకములు దొరుకుచోటు.

## పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.,)

పిల్లల లివర్ & స్లీప్ వ్యాధులను నివారించును.

డాక్టర్ పిళ్ళా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్సు

11, దక్షిణమాడవీధి — మైలాపూరు — మదరాసు.

తంగళ్ళోలము బ్రాంచి: 7, పారంగపాణి కోయిల — తూర్పువీధి.

తిరుమాఱల్లి బ్రాంచి: 15, పుంగిలియమ్మన్ కోయిల్ వీధి — తెప్పకుళం P O

— అన్ని మందులషాపులలోను దొరుకును —

## విటా * అశోక

స్త్రీల పాలిటి వరప్రసాదిని

శ్వేతరక్తప్రదరము—బుతుశూలలు—బుతుబద్ధము—నడుమునొప్పి—నిద్రలేకుండుట బలహీనము మొదలగు గర్భాశయ వ్యాధుల పోగొట్టి టానిక్కుగా పనిచేయును

వెల సీసా రు 2—8—0 లు

పి. ఆర్. గోపాల్‌బ్రదర్సు—ట్రంకురోడ్డు — నెల్లూరు.

# ★ కమ్యూనిస్టులకు నిర్మాణదృక్పథమే లేదు ★

(2-వ పేజీ తరువాయి)

"కాంగ్రెసు నాయకులు మన దేశానికి స్వతంత్రం తేలేరు. మన స్వాతంత్ర్య పోరాటాన్ని వారే ప్రారంభించాలి" (చూ. భారత కమ్యూనిస్టుపార్టీ యెన్నికల ప్రణాళిక 5 పేజీ)

స్వాతంత్ర్యమన్నది ఒకరు యిచ్చేదిగాదు ఒకరు తెచ్చేదిగాదు. ప్రజలు స్వశక్తితో సంపాదించుకున్న కష్టార్జితమే స్వరాజ్యం అవన్నా అంటే అర్థమౌతుందేగాని, కాంగ్రెసునాయకులు మనదేశానికి స్వరాజ్యం తేలేదని, పైగా వారు స్వాతంత్ర్యవ్యతిరేకులయ్యారనీ అనటం కేవలం సాహసపూరితమగు సత్యదూరమేగదా?

1885 లో యేర్పడిన కాంగ్రెసు - తిలక్, గోఖలేల నాయకత్వానంతరం, గాంధీజీ ప్రవేశంతో కాంగ్రెసు రాజకీయాలు అహింసా విప్లవ ధోరణిలో దిగి, అనేక పోరాటాలు, సత్యాగ్రహాలు సాగించి ప్రజలను స్వాతంత్ర్యమార్గాన నడిపించి కాంగ్రెసు నాయకత్వముగాక, మరెవరి నాయకత్వాన దేశం నడిచిందంటారు?

ప్రజాబలంతో కాంగ్రెసు సాగించిన కృషి, పోరాటాలవల్లగాక, కమ్యూనిస్టుల ప్రజాయుద్ధప్రలాపాలవల్లనే స్వతంత్రం వచ్చిందంటారా?

దేశమంతా బ్రిటిష్ సామ్రాజ్యవ్యతిరేకాగ్ని గోళంలా మండి కట్టుడికిన ఉడికిపోతుంటే, స్వాతంత్ర్యవీరులను, రైతాంగయోధులను చేతుల ప్రభుత్వానికి పట్టించి, ప్రజావ్యతిరేక చర్యలలో ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ పాల్గొన్న కమ్యూనిస్టుల దేశద్రోహపాత్రను దేశం మరచిపోయిందా? దేశం పరీక్షాసమయంలో నేనేత దేశద్రోహానికి తలపడ్డ విద్రోహులు యీనాడు 'స్వాతంత్ర్యం' గురించి బోధించటం; స్వాతంత్ర్య సంధాతలను నిందించటం అంధకారపూరితమగు సాహసమేగానీ అన్యం గాదు. జాతిపితయగు బాపూజీకే ఎసరుపెట్టిన వీరి అబద్ధాల ప్రచారానికి యెవరు మోసపోతారని?

ప్రయత్నంవల్లగానే సాధ్యం అన్నారు. "యీ యెన్నికలలోనూ కాంగ్రెసే మెజారిటీతో గెలుస్తుంది" అని ముందుగానే చెప్పిన వాడు ఎలెక్షన్ కమీషన్. ఎక్కడైనా చెదురుమదురుగా అక్కడక్కడా యితరపార్టీలు అపోజిషన్ కొంత గెల్చుకలిగితేగాని ప్రత్యామ్నాయ నాయకత్వంవహించే శక్తి యే ఒక్కపార్టీకి గాని, ఏ ఐక్యసంఘటనకు కలిసి పనిచేసే విభిన్న పార్టీల కలయికకుగూడ గానిలేదు.

కావున కమ్యూనిస్టుల యెలక్షన్ కేకే అయిన "కాంగ్రెసును కూడదిపెట్టాల" అనే నినాదంలో వాగాడంబరమేగాని క్రియాడంబరం లేదన్న మాట నిజమైంది.

### పారిశ్రామికరంగంలో వెనుకంజే!

ఇకపోతే కాంగ్రెసు మనకు రానున్న ఐదు సంవత్సరాలలో చేస్తానన్న దేమిటి? కమ్యూనిస్టులు చేస్తామన్న దేమిటి? అనే విషయానికి వద్దాం.

'స్వరూపం' చూస్తే, దేశంలోని అన్నివర్గాలకు, ప్రాతినిధ్యంవుంటుందనికొందరులో. కార్మికులు, రైతులు, మధ్యతరగతి ప్రజలు, జాతీయ బూర్జువాలు ... వీరందరికీ ప్రాతినిధ్యం వహించే ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని నిర్మిస్తారట!

కాంగ్రెస్ మాత్రం చేస్తున్నదదేనే! కాంగ్రెసు ప్రభుత్వం జాతీయంతేకా, అంటే యీ దేశంలోవుండే అన్నివర్గాలకూ ప్రాతినిధ్యం వహించే జాతీయప్రభుత్వమేగదా? విజాతీయ బూర్జువాలకుగాని, నిజాముతీయులకుగాని, జేటి మన ప్రభుత్వంలో ప్రాతినిధ్యంగాని స్థానంగానీ లేకేకదే? ఇంతకు పేరుమార్పుతప్ప చేసేదేమీలేదన్న మాట! ఈవిధంగా స్వరూపంలో కాంగ్రెసుకన్నా కమ్యూనిస్టులేమీగొప్పగాదు.

### అర్థరహిత ప్రకటనలు!

దేశంలోని బ్రిటిషు పెట్టుబడిని స్వాధీనం చేసుకొని జాతీయం చేస్తామంటారు. అదే కాలంలో "మన జాతీయ ప్రయోజనాలకను

స్తంభింపజేయటమే కమ్యూనిస్టు యెన్నికల ప్రణాళిక తోడ్పడగలదే గాని, ఆర్థిక వ్యవస్థ కేమాత్రమూ అభివృద్ధి వరదుటకు కమ్యూనిస్టులు తోడ్పడలేరన్న మాట! యింతనీచాతినీచాత్యంత ఘోరమైన ధోరణేగాని, నిర్మాణాత్మక దృక్పథం కమ్యూనిస్టులకు లేకేలేదన్న మాట!

అదే కాంగ్రెసుకు కమ్యూనిస్టులకోగల ప్రధాన తారతమ్యం; వాస్తవిక సమస్యల నెదుర్కొని పరిష్కరించుకొనేటందుకు కాంగ్రెస్!

మనదేశం ఆర్థికంగా పారిశ్రామికంగా యెంతో వెనుకబడింది. పరిశ్రమల పెంపుకు అవసరమైన యంత్రపరికరాలన్నీ విదేశాలనుండే. ముఖ్యంగా ఆంగ్లో - అమెరికా మొదలైన రాజ్యాల నుండి రావలసిందే! సోవియట్ రష్యా మొదలైన రాజ్యాలు యింతవరకు తమ పారిశ్రామికాభివృద్ధి కవసరమగు పరికరాలను నిర్మించుకోటంలో నే నిమగ్నమైనాయి. ఓరుంచు తోడ్పాటు అందించేంత అభ్యుదయ దశలో లేవా దేశాలు! ఇది చారిత్రక సత్యం.

## సాంఘిక వ్యవస్థను స్తంభింపజేయటమే వారిపని

పారిశ్రామిక రంగంలో—కాంగ్రెసుకన్నా కమ్యూనిస్టులు ఒక్క అడుగుగూడ ముందుకు వేయటంలేదు; ఇంకా ఒకవిధంగా కాల చక్రాన్ని వాళ్ళు వెనక్కులాగుతున్నట్లే అని పిస్తుంది.

'వర్గరహిత సమాజనిర్మాణమే తన ఆశయమని; నేటి నాగరిక సమాజంలో అందరు ప్రజలకూ సమానావకాశాలు లభింపజేయటమే తన కర్తవ్యమని' కాంగ్రెసు అధ్యక్షుడు జవాహర్‌లాల్ నెహ్రూ) నిన్న మొన్ననే బొంబాయిలో స్పష్టీకరించాడు; కాదు పునరుద్ఘాటించాడు.

కమ్యూనిస్టుల ఆశయంగూడ వర్గరహిత వ్యవస్థా నిర్మాణమే అనుకున్నా, వారు నిర్మించే నవసమాజంలో అన్ని వర్గాలకు సమానావకాశాలుండజాలవు. కమ్యూనిస్టుల పరిపాలన క్రింద వుంటూన్న యితర దేశాల తీరుచూస్తే

గుణ్యమైన షరతులపై పెట్టుబడిపెట్టేందుకు సిద్ధంగావున్న విదేశీ ప్రభుత్వాలయొక్క, పెట్టుబడిదారులయొక్క సహకారానికి స్వాగతమిస్తాం" అంటారు కమ్యూనిస్టులు! (చూ. వారి ఎన్నికల ప్రణాళిక-పేజీ 23)

ఒకవంక దేశంలోవున్న విదేశీపారిశ్రామిక సంస్థలన్నింటినీ స్వాధీనంచేసుకుంటామంటూనే (స్వాధీనం చేసుకోవటంలో వారికేమైనా నష్టపరిహారం యిస్తారాలంటే - ఆ విషయం తేల్చి చెప్పలేపోయినా యితరులే ఊహించాల యితర సందర్భాలలోవలె) మా హయాంలో దేశంలోకి విదేశీయులను పెట్టుబడిపెట్టమని ఆహ్వానించుతామనటంలో యేమైనా అర్థముందా? వీరు ఆహ్వానిస్తేమాత్రం యెవరు వస్తారు? తాము, తమ దేశీయులు అనుభవించలేనివా తెచ్చి మనకు యిచ్చుకోవటం? అంతా సుటకాయస్వాహా చేస్తానన్నవాడికి తెలిసితెలిసి యెవరైనా డబ్బు చేతికిస్తారా? వ్యక్తుల విషయంలో అలా యివ్వటం యెంత అసహజమో దేశాల విషయంలోనూ అంతేగదా?

### నిర్మాణ దృక్పథమే లేదు.

కావున పరిశ్రమల అభివృద్ధికి ప్రధానమైన పెట్టుబడి లేకుండా, దేశ ఆర్థిక వ్యవస్థను

అయినప్పటికిన్ని ఆంగ్లో-అమెరికా రాజ్యాల పట్ల ప్రత్యేక ఆదరణగాని, అభిమానంగాని చూపకనే, స్వతంత్ర వైదేశిక నీతి వహలం భిస్తూనే, ఆర్థిక రంగంలో, హితమైన అన్ని దేశాల సహాయ సహకారములను అర్థించింది.

విదేశీ పెట్టుబడిలేనిదే భారత పారిశ్రామికాభివృద్ధి సమగ్రంగా సాధ్యంగాదని కమ్యూనిస్టులు సైతం అంగీకరించారు. ఇక ఆ పెట్టుబడిని పొందే మార్గంలోనే భేదా ఉన్నమాట!

"నీయింట్లో నా పెండ్లెడతా, నాయింట్లో నీ పెండ్లిపెట్టు" అంటే చపలచిత్తులెవ్వరు యిం కెవ్వరూ ఆ ప్రతిపాదన నంగీకరించగలరా? విదేశీ పెట్టుబడిని ఆహ్వానించుటలో కమ్యూనిస్టుల వైఖరి సరిగ్గా యిట్లే వుంది. ఇక కాంగ్రెసో-యిరుపక్షాలకు గౌరవప్రదమైన షరతులపై విదేశీ పెట్టుబడిని ఆహ్వానిస్తున్నది. దానికి నూటికి నూరుపాళ్లు, వగా వున్నకొద్దిపాటి విదేశీ పెట్టుబడిని అలానే వుండనిచ్చిందేగాని వీరావేశంతో ఈక్షణమే భుక్తాయస్వాహా చేయలేదు! కాలము పరిస్థితులు కలిసిరాగా ముందెప్పుడో చేయవలసిన పనికి, కాలంగాని యీకాలంలో తలపడితే విపరీతఫలితాలనిస్తాయి! (సశేషం)

## పారిశ్రామిక రంగంలో కాంగ్రెసుకన్నా వెనుకంజే!

మొదటినుంచి, చివరదాకా యిలా అబద్ధాలతోను, అసత్యాలతోను కాలం వెళ్లబుచ్చుతూ వచ్చిన కమ్యూనిస్టులు మాట నిలకడకల్గివుంటారనే నమ్మకంగూడలేదు. వారిమతం మూలపురుషుడు కారల్ మార్క్స చెప్పాడు "End Justifies Means" అని.

### నాయకత్వంవహించలేరు!

ఎలెక్షన్లలో కమ్యూనిస్టుల End (ఆశయం) గెలుపొందటమేగదా. ఎలెక్షన్ గెలుపుకొరకు యెన్ని ఆశలుపెట్టినా, యెన్ని అబద్ధాలు చెప్పినా విజయం లభిస్తే చాలనే ధోరణితో ఓటర్లను అరచేతిలో వైకుంఠంచూపుతూ, అడియాసలకు లోనుచేస్తున్నారేగానీ, వారు సాధించగల్గేదేమీలేదు.

అసలు ఎన్నికలలో గెల్చి, కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా దేశానికి నాయకత్వం వహించగల శక్తి, తాహతు తమకు లేదని కమ్యూనిస్టు నాయకులు డాంగే తన దక్షిణాది యిటీవలి పర్యటనలో అన్నారు. కమ్యూనిస్టుపార్టీ వారు, వారి అనుచరులు అయినవారికి ప్రత్యేకోన్నత స్థానం యేర్పరచుకున్నా రాయాదేశాలలో! అంటే వర్గరహిత సమాజం అనేపేరుతో ఒక నూతన అధికార రాజకీయ దోపిడీవర్గాన్ని సృష్టించి, పట్టంగట్టుకున్నారన్నమాట!

ఇక 'వర్గరహిత సమాజనిర్మాణం' అనే ఆశయాన్ని మాటవరసకు కాంగ్రెసు అంగీకరించిందేగాని, మనసార అంగీకరించిన సూత్రం గాదని కమ్యూనిస్టులెవరైన తేలికగా అనవచ్చునేమో కాని అది వాస్తవం గాదు. నిజానికి అలా మాటవరసకు మాట్లాడేది కమ్యూనిస్టులేనని వారి యెన్నికల ప్రణాళికే రుజువుచేస్తుంది.

### స్వరూపంలో తేడాలేదు!

వారి ఎన్నికల ప్రణాళికలో "వర్గరహిత సమాజ నిర్మాణం" అనేపదం యెక్కడా మందుకైనా కన్పించదు. పైపెచ్చు వారు నిర్మిస్తామనే "ప్రజాతంత్ర ప్రభుత్వం" యొక్క

భిషగ్వర పండిత గండికోట దూర్వాస శాస్త్రి A.M.A.C. గారి
సుకుమార రసాయనం
C. D. L. 520.
మలబద్ధమును రూపుమాపి సుఖవిరేచనము చేయును.
వికారముండదు — పథ్యములేదు
బాల వృద్ధులు — గర్భిణీస్త్రీలుకూడా వాడవచ్చును.
శాంపిల్‌ప్యాకెట్టు 1-కి 0-2-6, డజను పెట్టె రు. 1-8-0
8 తులాల డబ్బీ 1-కి 1-4-0, డజను రు. 12-0-0.
అన్ని షాపులలోను దొరకును.
మార్తాండ ఆయుర్వేద ఫార్మసీ, రాజమండ్రి
నెల్లూరుజిల్లాకు ఏజంట్లు:—
భారతీ జనరల్ స్టోర్సు-ట్రంకురోడ్డు-నెల్లూరు

# అటు అమెరికా బ్రిటన్‌లు, ఇటు రష్యా-ఈ రెండింటిమధ్య ●●●

# ★ అరబ్ రాజ్యాలు అడకత్తెరలో పడ్డాయి ★

**……ప్రపంచ రాజకీయాలలో నెహ్రూ చెబుతున్న మూడోవర్గం వుండవలసిన అవసరాన్ని, మధ్య ప్రాచ్య రాజకీయాలు మరోసారి ధృవపరుస్తాయి..**

మధ్యప్రాచ్య రాజకీయాలలో చేరుస్న మారాముళ్ళమతోను మరో పెద్ద పాడిగుండం మొంచుకువస్తూవుంది.

మధ్యప్రాచ్య రక్షణసమాఖ్య పేరుతో అమెరికా బ్రిటన్‌లు గత మాసంలో చేసిన సూచనలను పురస్కరించుకొని, అరబ్ దేశాల పరిస్థితి రోకిరింపులకు లో నైపోతూవుంది.

"మధ్యప్రాచ్య రక్షణసమాఖ్య" పేరుతో అమెరికా బ్రిటన్‌లు చేసిన సూచనలనుబట్టి-

"అరబ్ దేశాలను కమ్యూనిజం ప్రమాదం నుంచి రక్షించడానికిగాను అన్ని దేశాల సహకారంతో ఒక సంయుక్త "మిలిటరీ కమాండ్" ఏర్పాటుచేయబడుతుంది. ఈ రక్షణ సమాఖ్యలో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, టర్కీ, గ్రీస్, దేశాలతోబాటుగా అరబ్ దేశాలన్నీ కూడా సభ్యత్వం కలిగివుండాలి. ఆయా ఏర్పాట్లననుసరించి, ఆయా దేశాలు సైనికులనిచ్చి ఈ సమాఖ్యకు తోడ్పడటమేగాక, ఈ సమాఖ్య ఉపయోగం నిమిత్తం విమానాశ్రయాలు, సైనికాశ్రయాలు నౌకాశ్రయాలను ఈయవలసివుంటుంది.

ముఖ్యమైన ఈ సూచనను తెలియజేస్తూ, అమెరికా, బ్రిటన్‌లు చేసిన ప్రతిపాదనను గూర్చి ఆయా అరబ్ దేశాలు ఆలోచనలుచేస్తూవున్న సమయంలో మబ్బులేని ఆకాశంనుండి పిడుగుపడ్డట్టు రష్యానుండి అరబ్ దేశాలకన్నిటికీ విడివిడిగా హెచ్చరికలు చేరుకున్నాయి. ఆ హెచ్చరికల సారాంశం ఇది: మధ్య ప్రాచ్య రక్షణసమాఖ్య పేరుతో అమెరికా బ్రిటన్‌లు చేస్తూవున్న ప్రతిపాదనలను ఆమోదించి, అందు సభ్యులుగా చేరదలుచుకుంటే, ఆ చర్య రష్యాపట్ల జరిగిన విరోధచర్యగానే రష్యా పరిగణిస్తుంది. అరబ్ దేశాలు ఇరాలుగా చేస్తూవున్న స్వాతంత్ర్యోద్యమాలను సానుభూతితో చూస్తున్న దేగాని, రష్యా, అరబ్ దేశాలయొక్క కర్తృచర్యలను ఆపివుండదలేదు. కనుక, తీవ్రపరిస్థితులు ఏర్పడకుండా చూచుకోవలసిన బాధ్యత మీదే" అని రష్యా హెచ్చరించింది-

ఈ హెచ్చరికలు చేరినతరువాత అరబ్ రాజ్యాలలో ఒక విధమైన సంచలనం బైలుదేరింది.

అమెరికా, బ్రిటన్‌లయెడ స్నేహంగానే వుంటూవచ్చిన అరబ్ రాజ్యాలలో ఇటీవలకొన్ని అప్రీతికరమైన సంఘటనలు బైలుదేరాయి.

పర్షియాలో "ఆంగ్లో-ఇరానియన్ నూనె సమస్య"పై వచ్చిన పేచీతో బ్రిటన్ పర్షియాలు పరమశత్రువులుగా మారివున్నాయి.

1936 సంవత్సరపు ఒడంబడికను రద్దుచేస్తూ, సూయజ్ కాలువను, సూడాన్‌ను వదిలి వెళ్ళిపోవలసినదనే ఉద్యమాన్ని పురస్కరించుకొని బ్రిటన్ ఈజిప్టులమధ్య తుపాకీగుళ్ళు పేలుతూ వున్నాయి.

ఈజిప్టు, పర్షియాలలో రగులుతున్న ఆగ్రహం తీరకముందే, ఇరాక్‌లో కూడా బ్రిటన్ పట్ల వ్యతిరేకోద్యమం బైలుదేరబోతున్న సూచనలు అప్పుడే కనపడుతున్నాయి. ఇరాక్‌లో బ్రిటనుకు ప్రసిద్ధమైన ఒక విమానాశ్రయమున్నది. నూనె పంటకూడా బ్రిటన్ పెత్తనంలోనే సాగుతూవుంది.

పర్షియాలో వలెనే, ఇరాక్‌లోకూడా నూనె పంటను జాతిపరంచేయాలని, విమానాశ్రయం దగ్గరనుండి వెళ్ళగొట్టాలని ఇరాక్‌లో ఒకపక్షం బలమైన ఉద్యమాన్ని లేవదీస్తున్నది.

పాలెస్తీనా, ట్రాన్స్‌జోర్డాన్, లెబనాన్, అరేబియాలుకూడా అటూయిటూ చెప్పక గోడమీద పిల్లివాటాన్ని ప్రదర్శిస్తూ వున్నాయి. ఐతే, ఇజ్రాయిల్ మాత్రం ఇంతవరకూ అమెరికా బ్రిటనులకు మద్దతునిస్తూనే వున్నది కాని, రష్యా హెచ్చరిక చేసినతర్వాత నానిర్ణయం ఎట్లుండగలదో సంశయాస్పదమే!

మధ్యప్రాచ్య అరబ్ దేశాలకు అమెరికా బ్రిటనులకు మధ్య నేటి పరిస్థితులు ఇట్టి అప్రీతికరమైన వాతావరణంలో నడుస్తూవున్నాయి.

అయితే, అరబ్ దేశాలకు రష్యాయెడ మహా ద్వేషం వీటున్నా ఏకోనాక వుండివుండదేమో. కమ్యూనిజాన్ని తమకు ప్రబల శత్రువుగా భావిస్తూ అరబ్ ప్రభుత్వాలు నాటినుండి యాలు ప్రకటించివున్నాయి.

అయినప్పటికీ, ఈజిప్టు ఇటీవల ఆయుధ కష్టాలకోసం రష్యాను అర్థించినట్లు కొన్ని వార్తలు రాకపోలేదు. కాని, అమెరికా బ్రిటన్‌లను బెదిరించటానికి మాత్రమే ఈజిప్టు రష్యాతో ఏవైనా కొన్ని కార్యాలకు కర్తవ్యాలు ఏర్పాట్లను చేసికొంటే చేసికోవచ్చును గాని, రష్యా పక్షం చేరబోదని నేమాట కల్ల-



అందువల్లనే అరబ్ రాజ్యాలు అస్పష్టంగా ప్రకటిస్తూ వున్నాయి. ఏమంటే- "మధ్య ప్రాచ్యానికి రష్యా వలన ప్రమాదం ఏ ఒక్కనాటికీ కలుగబోదు; కాని, మధ్యప్రాచ్య దేశాలలో పశ్చిమ రాజ్యాలు తమ ప్రాబల్యాన్ని నిలుపుకొన్నంతకాలమూ, రష్యా ఈ దేశాలపై శత్రుభావాన్ని కలిగి వుంటుంది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు మధ్యప్రాచ్యాన్ని వదిలి వెళ్ళినమరుక్షణంనుంచి ఆదేశాలకు రష్యావలన ఎట్టి ప్రమాదమూ వుండబోదు" అని.

అందుకే, పర్షియా, ఈజిప్టులు ఈ వాదాన్ని ఇదివరలోనే ఐక్యరాజ్యసమితి ఎదుట చెప్పివున్నాయి. ఇటీవల జరిగిన సంప్రదింపుల్లో పర్షియా ఈజిప్టులు బ్రిటన్‌ను ఈ విషయమై అసందిగ్ధంగా తెలియజేశాయి. అయినా, బ్రిటన్ ఈ వాదాన్ని సానుభూతితో వున్నట్లు కనపడదు.

కాని, పారిస్‌లో ఐక్యరాజ్యసమితి సమావేశానికి హాజరైవున్న అరబ్ రాజ్యాల ప్రతినిధులందరూ కలిసి, అమెరికా బ్రిటన్‌లు చేసిన మధ్యప్రాచ్య రక్షణ సమాఖ్యలోని సూచనలకు కొన్ని ప్రతి సూచనలు చేయబోతున్నారు- ఈ సూచనలనుబట్టి అమెరికా బ్రిటన్‌ల మధ్యప్రాచ్య దేశాలతో వుండగల సంబంధాలకిప్పు రూపం తేటతెల్లమవుతుంది-

అంతవరకు-అరబ్ దేశాల పరిస్థితి అడకత్తెరలో పడిన పోకచెక్కవలెగానే వుండక తప్పదు.

ఇక చర్చిల్ తలపెట్టిన అగ్రరాజ్యనాయకుల సమావేశం, ఈ సమస్యపట్లకూడా ఒక అనుకూలమైన విధానాన్ని ప్రతిపాదిస్తుందేమో చూడవలసి వున్నది.

---

## పండిట్ నెహ్రూపై దావా

స్వతంత్ర అభ్యర్థులను ఎన్నుకోవద్దని ప్రధాని గా నెహ్రూ తన ఉపన్యాసంలో చెప్పాడని, అది కేవలం లోడ్‌లోని ఎన్నికల నియమ విరుద్ధంగా వున్నదని నెహ్రూపై తిరువేంద్రం లోని ఒక స్వతంత్ర అభ్యర్థి ఎలెక్షన్ దావా వేశాడు.

---

## ఆంధ్రదేశంలో పోలింగ్ తేదీలు

★

[ఈ పోలింగ్ తేదీలు ఆయా పార్లమెంటు నియోజకవర్గాల వారిగా యివ్వబడినవి. పార్లమెంటరీ నియోజకవర్గంలోని, అసెంబ్లీ నియోజకవర్గాలకుకూడ పార్లమెంటు అభ్యర్థి ఎన్నికతోపాటు, అదే రోజు, అదే సమయంలో ఎన్నికలు జరుగును.]

| | | | |
|---|---|---|---|
| (1) | రాజమండ్రి (2) | ,, | 2 |
| (2) | ఏలూరు | ,, | 2 |
| (3) | ఒంగోలు (2) | ,, | 2 |
| (4) | బర్హాం | ,, | 2 |
| (5) | నర్సారావుపేట | ,, | 5 |
| (6) | నెల్లూరు | ,, | 5 |
| (7) | కర్నూలు | ,, | 5 |
| (8) | విశాఖపట్నం (2) | ,, | 8 |
| (9) | గుంటూరు | ,, | 8 |
| (a9) | అనంతపురం | ,, | 9 |
| (10) | తెనాలి | ,, | 11 |
| (11) | విజయనగరం | ,, | 12 |
| (12) | కాకినాడ | ,, | 12 |
| (13) | పెనుగొండ | ,, | 12 |
| (14) | శ్రీకాకుళం | ,, | 16 |
| (15) | గుడివాడ | ,, | 16 |
| (16) | విజయవాడ | ,, | 16 |
| (17) | నంధ్యాల | ,, | 16 |
| (18) | ఏలూరు (2) | ,, | 21 |
| (19) | కడప | ,, | 21 |
| (20) | తిరుపతి | ,, | 21 |
| (21) | పార్వతీపురం | ,, | 23 |
| (24) | మచిలీపట్నం | జనవరి | 24 |
| (25) | చిత్తూరు (2) | ,, | 25 |

---

## రైతు పంచాంగం

### వృష్టి

1951 నవంబరు 30 తేదీనుండి డిశంబరు 28 తేదీవరకు మార్గశిర్ష మాసము. ఈమాసమున గ్రహములు నీరసాడి కాగ్రహపాడి సంచార శుక్రుడు పూర్వదిక్ స్వాతీ (శ్రవణ)నక్షత్ర సంచార దోషము వలన వృష్టిభంగమై శీతాతీతము స్వల్ప వర్షము కురియును.

### జ్యేష్టకార్తె

డిసెంబరు 3 తేదీ సోమవారం ఉదయం గం. 8.0 లకు జ్యేష్టకార్తె ప్రవేశం, అర్ధ జల రాశి, అతివృష్టి. డిశంబరు 2, 3, 4 తేదీలలో జలమండలి యోగము.

### డిశంబరు తిధులు

1 శని తదియ రా 12.24 గం. వరకు
2 ఆది చవితి రా 9.53 గం. వరకు
3 సోమ పంచమి రా 7.25 గం. వరకు
4 మంగళ షష్టి సా 5.5 గం. వరకు
5 బుధ సప్తమి ప 3.0 గం. వరకు
6 గురు అష్టమి ప 1.19 గం. వరకు
7 శుక్ర నవమి ప 12.7 గం. వరకు

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

---

స్థాపితము 1920

కుష్ఠు - బొల్లి

మొదలగు సుఖరోగాది చికిత్సా నిపుణులు

కేటలాగు - ఉచితము

రెడ్డి & కో., (రిజిష్టర్డు)

H.O. గోపాలపురం-కొవ్వూరు (గోదావరిజిల్లా)

(వయా కొవ్వూరు.)

బ్రాంచి:- కావువీధి—నెల్లూరు

గొప్ప బిల్డింగు విక్రయం

సూళ్ళూరు నరసింగరావుపేట, స్టేషన్ ఎదురు, మెయిన్‌రోడ్డులో 13 కాపురములకు పైబిల్డింగుతోసహా: 60 అంకణములు ప్లాటు. కాంపౌండులో 20 అంకణములు ఖాళీస్థలం, 3 కక్కసులు, ఒక బావి యున్నవి. ప్రస్తుతం బాడుగలు రు 195/- లు. క్రయము 20 వేలు కోరంబడు. ★ ★ ★

ఆస్టిన్ మోటారుకారు అన్ని క్రొత్త సామానులు రు 2000/- లు.

S. B. B. L. GUN 12 BORE Good Order - Apply to:-

క్రిష్ణసింగు

నరసింగరావుపేట—సూళ్ళూరు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170 Thipparajuvari St., Nellore.